

రాష్ట్ర ప్రజలకు
ముఖ్యమంత్రి
చంద్రబాబు నాయుడు
నూతన సంవత్సర
శుభాకాంక్షలు

కొత్త సంవత్సరంలో ప్రతీ కుటుంబం
ఆశించిన లక్ష్యాలు చేరుకోవాలని ఆకాంక్ష



# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

గుంటూరు - గురువారం 1 జనవరి 2026 | సంపుటి:9 | సంచిక:364 | పేజీలు:8+4 | వెల: రూ.5

GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM







## దృశ్య రూపంలో మనం
## త్వరలో యూట్యూబ్ ఛానల్

ఈ పదేళ్ల మా సుదీర్ఘ ప్రయాణంలో మరెవ్వరికీ సాధ్యం కాని రీతిలో మేం పాఠకుల అభిమానాన్ని సంపాదించాం.. అందుకు చెక్కుచెదరని మా మనం సైన్యం (మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉన్న మా జర్నలిస్టులు) ప్రధాన కారణం.. ఎన్ని అడ్డంకులు ఎదురైనా కేవలం విలువలకు కట్టుబడే మా ప్రయాణాన్ని కొనసాగించాం. ఇకపై కూడా ఇదే రీతిలో మా ప్రయాణం ఉంటుందని చెప్పేందుకు ఒకింత గర్వపడుతున్నాం..ఈ దశాబ్ద కాలంలో న్యూస్ పేపర్ రూపంలో మీ మదిలో చెరగని ముద్ర వేసిన మనం ఇక దృశ్యంలోకి కూడా అడుగు పెట్టబోతోంది.. ఈ సంక్రాంతి పర్వదినం తర్వాత యూట్యూబ్ ఛానల్ తో మిమ్మల్ని పలకరించేందుకు సిద్ధమవుతోంది.. ఏ నినాదంతో పత్రికను ప్రారంభించామో అదే నినాదం జనం కోసం అక్షర యజ్ఞం యూట్యూబ్ ఛానల్ రూపంలోనూ కొనసాగుతుంది.. ఈ నూతన సంవత్సరం వేళ మీ అందరితో ఈ సంతోషకరమైన వార్తను పంచుకోవడం మాకెంతో ఆనందంగా ఉంది.. మీ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

- మేనేజ్‌మెంట్

# కొత్త సంవత్సరంలో కేబినేట్ భేటీ

## జనవరి 8న మంత్రివర్గ సమావేశం

## కీలక అంశాలపై చర్చించే అవకాశం

**అమరావతి,డిసెంబర్31(మనం న్యూస్):** కొత్త సంవత్సరంలో ఏపీ మంత్రి మండలి సమావేశం జనవరి 8న జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో చర్చించాల్సిన అంశాలకు సంబంధించి ఆయా శాఖలు తమ ప్రతిపాదనలను జనవరి 6వ తేదీ సాయంత్రం 4:00 గంటలలోపు సమర్పించాలని మెమో జారీ చేశారు. నిర్ణీత గడువులోగా ప్రతిపాదనలు అందజేయాలని అధికారులకు సూచించారు.
కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండటంతో, శాఖల నుంచి వచ్చే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గత సమావేశాల్లో అమలు చేసిన పథకాలపై సమీక్ష, భవిష్యత్ పెట్టుబడుల ప్రణాళికలు, ప్రధాన సదుపాయాల అభివృద్ధి, విద్యా, రోడ్లు, రవాణా, పెట్టుబడుల ప్రోత్సాహం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విభాగాల ప్రతిపాదనల ఆధారంగా కేబినెట్ సమావేశంలో ముఖ్య నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. కొత్త ప్రాజెక్టుల అనుమతులు, కీలక పదవుల నియామకాలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## వృద్ధులను గౌరవించుకోవడం
# మన బాధ్యత
### ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో మంత్రి దుర్గేశ్



**కాకినాడ,డిసెంబర్31(మనం న్యూస్):** కుటుంబాలను నిలబెట్టి.. సేవలందించిన వృద్ధులను గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. వృద్ధులకు గౌరవం ఇవ్వడం మన బాధ్యతని అన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం కూడా వారికి ప్రాధాన్యత ఇస్తూ ఇంటింటికీ వెళ్లి పింఛను పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటోందన్నారు. పింఛన్ల పంపిణీలో భాగంగా పెరవలి మండలం అన్నవరప్పాడులో బుధవారం పలువురు వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను మంత్రి పంపిణీ చేశారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నవరప్పాడులోని వేంకటేశ్వరస్వామి ఆలయ పునరుద్ధరణకు రూ. 2 కోట్లు మంజూరు చేయించినట్లు ఆయన వెల్లడించారు. రాబోయే పుష్కరాలకు

...మిగతా 2లో

## నూతన సంవత్సరంలో మన్యం ప్రాంత
# గిరిజనులకు పవన్ ప్రత్యేక కానుక



**అమరావతి:** నూతన సంవత్సరంలో మన్యం ప్రాంత గిరిజనులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక కానుక ప్రకటించారు. గిరిజన మహిళలను గర్భస్రావాలు, రక్తహీనత నుంచి రక్షించేందుకు అరకులోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో బ్లడ్ బ్యాంక్ భవనం ఏర్పాటు చేయనున్నారు. ఏప్రిల్ నెలలో అడవితల్లి బాట కార్యక్రమం ప్రారంభోత్సవానికి వెళ్లిన సందర్భంలో కురిడీ గ్రామంలో పవన్.. గిరిజనులతో మాటా మంతి నిర్వహించారు.
అప్పుడు.. ఓ మహిళ రక్తహీనత కారణంగా గిరిజనులు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలను పవన్ దష్టికి తీసుకువచ్చారు. జన్యుపరంగా వచ్చే సికిల్ సెల్ ఎనీమియా రుగ్మత గర్భిణుల ఉసురు తీస్తోందని వివరించారు. సమస్యకు పరిష్కారం చూపుతానని డిప్యూటీ సీఎం మాటిచ్చారు. ఆ మేరకు సికిల్ సెల్ ఎనీమియా నివారణపై వైద్య నిపుణులతో చర్చించారు. వారసత్వంగా వచ్చే ఈ వ్యాధి తీవ్రత రక్తమార్పిడి ద్వారా తగ్గించే అవకాశం

...మిగతా 2లో

## ఆలయాల్లో అపచారాలు
# జరిగితే ఉపేక్షించడం
### వరుస ఘటనలపై మంత్రి ఆనం హెచ్చరిక



**నెల్లూరు,డిసెంబర్31(మనం న్యూస్):** ఆలయాల్లో తప్పులు,అపచారాలు జరిగితే ఉపేక్షించబోమని, ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి హెచ్చరించారు. ద్రాక్షారామం, సింహాచలం, నంద్యాల ఘటనలపై ఆత్మకూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఘటనలపై వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టామని, పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ

...మిగతా 2లో

# ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం
### పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి డోలా

**ఒంగోలు,డిసెంబర్31(మనం న్యూస్):** జగన్ మాదిరిగా ప్రజలను మోసం చేయబోమని.. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని ఏపీ మంత్రి డీఎస్‌బీవీ స్వామి అన్నారు. ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం రాజోలుపాడులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశామన్నారు. కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళ్తోందని చెప్పారు.ప్రతి ఇంటికీ సంక్షేమంతో సీఎం చంద్రబాబు.. దేశానికే రోల్ మోడల్‌గా నిలిచారని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రగతి కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్ తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అందరూ సంతోషంగా ఉన్నారని చెప్పారు.



## రాష్ట్రంలో 3
# మున్సిపాల్టీల గ్రేడ్‌ల పెంపు
### జాబితాలో కదిరి,తణుకు, కొవ్వూరు

**అమరావతి,డిసెంబర్31(మనం న్యూస్):** రాష్ట్రంలో 3 మున్సిపాల్టీల గ్రేడ్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శ్రీసత్యసాయి జిల్లాలోని కదిరి మున్సిపాలిటీ హోదా పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చింది. స్పెషల్ గ్రేడ్‌లో ఉన్న కదిరి మున్సిపాలిటీ హోదాను సెలక్షన్ గ్రేడ్‌కు పెంచారు. గడచిన రెండేళ్లలో మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలను పరిగణనలోకి తీసుకుని హోదా పెంచారు. గ్రేడ్1లో ఉన్న పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మున్సిపాలిటీ హోదాను

...మిగతా 2లో

# ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంచిన అచ్చన్న

**శ్రీకాకుళం,డిసెంబర్31(మనం న్యూస్):** శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో మంత్రి అచ్చెన్నాయుడు ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం అవ్వాతాతల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. నందిగాం మండలం దీనబంధుపురంలో గత

...మిగతా 2లో



# రాష్ట్రాన్ని గాడిలో పెట్టిన ఘనత బాబుదే: దేవినేని

**విజయవాడ,డిసెంబర్31(మనం న్యూస్):** కూటమి సర్కార్ పాలనలో రాష్ట్రం చీకటి పాలన నుంచి పారదర్శక పాలన దిశగా ముందుకు సాగుతోందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాడు అన్ని రంగాల్లోనూ వెనుకబడిన రాష్ట్రాన్ని.. సీఎం చంద్రబాబు నాయుడు తిరిగి గాడిలో పెట్టారని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ.. అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం.. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పెట్టుబడులు,

...మిగతా 2లో

## భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణలో
# ఎవరి జోక్యమూ లేదు
### భారత విదేశాంగ శాఖ స్పష్టీకరణ



**ఢిల్లీ, డిసెంబర్ 31:** ఈ సంవత్సరం భారత్-పాకిస్థాన్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతల సడలింపునకు తామే మధ్యవర్తిత్వం నడిపామని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ చేసిన ప్రకటనను భారత విదేశాంగ శాఖ ఖండించింది. పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ విషయంలో ఎవరి జోక్యం లేదని స్పష్టం చేసింది. ఇది రెండు దేశాల సైనిక డీజీఎంవోల చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, ఇందులో మూడో పక్షం పాత్ర లేదని

...మిగతా 2లో

# లేబర్ కోడ్స్ డ్రాఫ్ట్ రూల్స్ నోటిఫై చేసిన కేంద్రం

**ఢిల్లీ, డిసెంబర్ 31:** కార్మిక చట్టాల స్థానే ఇటీవల ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లకు సంబంధించి డ్రాఫ్ట్ రూల్స్‌ను కేంద్రం నోటిఫై చేసింది. వేతనాలు; సామాజిక భద్రత; పారిశ్రామిక సంబంధాలు; వృత్తి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులకు సంబంధించిన కోడ్ల ముసాయిదా నిబంధనలపై అభిప్రాయ సేకరణ చేపట్టనుంది. 2026 ఏప్రిల్ 1 నుంచి వీటిని దేశవ్యాప్తంగా అమల్లోకి తీసుకొచ్చే ఉద్దేశంతో డ్రాఫ్ట్ రూల్స్ను ప్రచురించింది. ఉమ్మడి జాబితాలోకి వచ్చే అంశం కావడంతో ఆయా రాష్ట్రాలు కూడా ఈ నిబంధనలను నోటిఫై చేయాల్సి ఉంటుంది.

# పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ దాడి
### ఉగ్రదాడిగా పేర్కొన్న రష్యా
### అవాస్తవమన్న కీవ్ ప్రభుత్వం
### ఇది ఆందోళనకరమన్న ప్రధాని మోడీ



**మాస్కో, డిసెంబర్ 31:** రష్యా అధ్యక్షుడు పుతిన్ అధికార నివాసంపై దాడి జరిగింది. 91 దీర్ఘశ్రేణి డ్రోన్లను ఉక్రెయిన్ ప్రయోగించిందని రష్యా విదేశాంగశాఖ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం ఆ దృశ్యాలు విడుదలయ్యాయి. రష్యా రక్షణశాఖ వాటిని బయటపెట్టింది. ఈ వీడియో ప్రారంభంలో కూలిన డ్రోన్

...మిగతా 2లో

## ఉక్రెయిన్లో బఫర్ జోన్ విస్తరణకు పుతిన్ ఆదేశాలు
రష్యా జనరల్ వాలేరి గెరసిమోవ్

2

# కిరిబాటిలో తొలి న్యూ ఇయర్ వేడుకలు



కొత్త ఏడాదికి ప్రప్రథమంగా వేడుకలతో స్వాగతం పలికిన రికార్డు దక్కించుకుంది ఆ చిన్ని దేశమే. దాని పేరే.. కిరిబాటి. పసిఫిక్ మహా సముద్రంలో దేశం హోదా పొందిన ద్వీపమైన ఇది క్రిస్మస్ ఐలాండ్‌గా పేరు పొందింది. ఈ ద్వీప ప్రాంతంపై ప్రతిరోజూ తొలి సూర్య కిరణాలు ప్రసరిస్తుంటాయి. అందుకని, అక్కడ నూతన సంవత్సర వేడుకలు అందరికన్నా ముందే జరుగుతాయి. మన దేశంలో దాదాపు 7.30 గంటల తర్వాత కొత్త ఏడాది ఆగమనం జరుగుతుంది.

## పోస్టల్ డిపార్ట్‌మెంట్
# మూసివేత

**కోపెన్ హేగన్(డెన్మార్క్), డిసెంబర్ 31:** డెన్మార్క్ ప్రభుత్వం.. దాని 400 సంవత్సరాల నుంచి కొనసాగిస్తున్నదేశంలోని పోస్టల్ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ప్రజలు డిజిటల్ కమ్యూనికేషన్ వైపు మొగ్గు చూపుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. దీనితో తపాలా సేవలను ముగించిన తొలి దేశంగా డెన్మార్క్ నిలిచింది. ఈ ఏడాది ప్రారంభం నుంచే దేశంలోని రెడ్ మెయిల్ బాక్సులను ప్రభుత్వం తొలగిస్తూ వస్తోంది. జూన్ నుంచి ఇప్పటివరకు దాదాపు 1,500 మెయిల్ బాక్సులను తొలగించింది. డిసెంబరులో వీటిని స్వచ్ఛంద సంస్థల కోసం విక్రయించింది. అయితే వీటిని డెన్మార్క్ ప్రజలు సైతం కొనుగోలుకు ఆసక్తి చూపించారు.

# ఆలయాల్లో అపచారాలు జరిగితే ఉపేక్షించడం

(మొదటి పేజీ తరువాయి)

చేసినట్లు తెలిపారు. కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం భీమేశ్వర ఆలయం వెలుపుల శివలింగాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. ఆలయ సిబ్బందిపై కక్షతో అర్ధరాత్రి వేళ నిందితుడు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తేలింది. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే ఆలయంలో నూతన శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. నంద్యాలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వెండి వస్తువుల స్థానంలో నకిలీ వస్తువులు పెట్టిన విషయమై కర్నూలు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌ను విచారణాధికారిగా నియమించాం. వెండి ఆభరణాలు తిరిగి స్వామివారికి చేరే వరకు తప్పు చేసినవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. సింహాచలం అప్పన్న ప్రసాదంలో పురుగు రావడాన్ని గుర్తించి తెలిపిన భక్తుడితో దురుసుగా ప్రవర్తించిన ఆలయ ప్రసాదం కౌంటర్ ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈవోను ఆదేశించామని అన్నారు. ఇప్పటికే ఎఫ్ఐఆర్‌ను నమోదు అయింది. ఆలయాల పరిరక్షణ, సామాన్య భక్తుల భద్రత కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. గతంలో ఎన్నడూ లేని విధంగా ముక్కోటి ఏకాదశి రోజున దేవాలయాలకు భక్తులు భారీగా తరలి వచ్చారని అని మంత్రి తెలిపారు.

# నూతన సంవత్సరంలో మన్యం ప్రాంత గిరిజనులకు పవన్ ప్రత్యేక కానుక

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్న వారి సూచన మేరకు అక్కడ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. నూతన సంవత్సర కానుకగా బ్లడ్ బ్యాంకు భవన నిర్మాణం చేపట్టనున్నట్లు పవన్ ప్రకటించారు. ఈ బ్లడ్ బ్యాంకు భవనంలో అవసరాలకి అనుగుణంగా రక్తం నిల్వ చేసుకునేందుకు అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నారు. దీనికి సంబంధించిన నిధులను పవన్ కల్యాణ్, మరికొందరు దాతలు సమకూర్చనున్నారు. త్వరలోనే భవనం నిర్మించి అరకు ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానిస్తామని పవన్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 1,500 మంది సికిల్ సెల్ ఎనీమియా బాధితులకు డిప్యూటీ సీఎం నిర్ణయం ఉపశమనం కలిగించనుంది.



## వృద్ధులను గౌరవించుకోవడం మన బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు రంగినీడి గంగాధరరావు కుమారుడు సత్యనారాయణ (బాబి) ఇటీవల మృతి చెందడంతో గంగాధరరావును, సోదరుడు కట్లయ్యల కుటుంబాలను మంత్రి పరామర్శించారు.

## రాష్ట్రంలో 3 మున్సిపాల్టీల గ్రేడ్‌ల పెంపు

(మొదటి పేజీ తరువాయి)

సెలక్షన్ గ్రేడ్ కు పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. 2022 నుంచి మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలు సంతృప్తికరంగా ఉండటంతో హోదా పెంచాలని నిర్ణయించి నోటిఫికేషన్ జారీ చేసింది. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపాలిటీ హోదా గ్రేడ్ 3 నుంచి గ్రేడ్1కు పెంచుతూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మున్సిపాలిటీకి 2021 నుంచి వచ్చిన ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని హోదా పెంపు నిర్ణయం తీసుకున్నారు. హోదాల పెంపు ఇవాళ్టి నుంచే అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంచిన అచ్చన్న

(మొదటి పేజీ తరువాయి)

వైకాపా ప్రభుత్వం తొమ్మిది మంది లబ్దిదారులకు అన్యాయంగా నిలిపివేసిన పింఛన్లను కోర్టు ఆదేశాల మేరకు తొలగించిన రోజు నుంచి ఇప్పటివరకు వారికి ఇవ్వాల్సిన మొత్తాన్ని లెక్కగట్టి రూ. 18 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.50 వేల కోట్లకు పైగా పింఛన్ల పంపిణీకే ఖర్చు పెట్టామన్నారు. పేదలకు పింఛన్ల పంపిణీ అత్యంత సంతృప్తినిచ్చే కార్యక్రమమని పేర్కొన్నారు.

# పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ దాడి

(మొదటి పేజీ తరువాయి)

ఒకటి కనిపిస్తోంది. నోవ్గొరోడ్ ప్రాంతంలో పుతిన్ నివాసంపై ఆదివారం రాత్రి, సోమవారం తెల్లవారుజామున డ్రోన్లతో దాడికి ఉక్రెయిన్ ప్రయత్నించిందని రష్యా వెల్లడించింది. అయితే, దీన్ని ఉగ్రదాడిగా పేర్కొంది.

ఉక్రెయిన్ ప్రయోగించిన డ్రోన్లను అన్నింటినీ నిర్వీర్యం చేశామని, నివాసానికి ఎటువంటి నష్టం కలగలేదని క్రెమ్లిన్ పేర్కొంది. ఇది శాంతి చర్చలకు విఘాతం కలిగించే దాడి అని విదేశాంగశాఖ మంత్రి లవ్రోవ్ హెచ్చరించారు. అయితే ఈ వ్యాఖ్యలను ఉక్రెయిన్ ఖండించింది. ఇదంతా అవాస్తవమని చెప్పింది.

కాగా.. అధ్యక్షుడి నివాసాన్ని లక్ష్యంగా చేసుకున్నారనే నివేదికలు తీవ్ర ఆందోళన కలిగించాయని భారత ప్రధాని మోడీ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఘర్షణలకు ముగింపు పలకడం, శాంతి సాధనకు ప్రస్తుతం కొనసాగుతోన్న దౌత్య ప్రయత్నం అత్యంత ఆచరణీయ మార్గమని ఆయన ప్రకటించారు.



## భారత్– పాక్ మధ్య కాల్పుల విరమణలో ఎవరి జోక్యమూ లేదు

(మొదటి పేజీ తరువాయి)

పునరుద్ఘాటించింది. పాకిస్థాన్‌తో కాల్పుల విరమణపై ఇప్పటికే పలు సందర్భాల్లో తమ వైఖరిని స్పష్టం చేసినట్లు వెల్లడించింది. ఈ ఏడాది భారత్-పాకిస్థాన్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతల సడలింపునకు తామే మధ్యవర్తిత్వం నడిపామని చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ మంగళవారం ప్రకటించారు. ఉత్తర మయన్మార్ సంక్షోభం, ఇరాన్ అణు సమస్య, ఇజ్రాయెల్-పాలస్తీనా ఉద్రిక్తతల పరిష్కారానికీ తాము మధ్యవర్తిత్వం వహించామని చెప్పారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్థాన్‌ల మధ్య జరిగిన కాల్పుల విరమణ అంగీకారం కుదిర్చారంటూ భారతీయ మూలాలున్న ట్రంప్ సహాయకుడు రికీ గిల్‌కు అమెరికా ప్రభుత్వం తాజాగా సత్కరించి, అవార్డు ప్రదానం చేయడం గమనార్హం.

# బీమా రంగంలో గణనీయమైన మార్పులు

- 2025 లో వృద్ధి సాధించిన జీవిత బీమా
- బీమా అవగాహనా కమిటీ (ఐఏసి లైఫ్) ఛైర్ పర్సన్ కమలేష్ రావు

Sabse Pehle Life Insurance

విజయవాడ: బీమా రంగంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, మరి ముఖ్యంగా జీవిత బీమా లో పెను మార్పులకు నాంది పలికిందని బీమా అవగాహనా కమిటీ (ఐఏసి లైఫ్) ఛైర్ పర్సన్ కమలేష్ రావు అన్నారు. 2025 సంవత్సరం ముగింపు సందర్భంగా జీవిత బీమా నివేదిక వివరాలపై ఆయన మీడియాతో మాట్లాడుతూ

2025 సంవత్సరం కొన్ని గీటురాయి కస్టమర్ కేంద్రిత చొరవ కార్యక్రమాలను చవి చూసిందన్నారు. జీవిత బీమా సార్వత్రిక సామాజిక సంక్షేమ మద్దతును అందించడంలో అవి కేంద్రీయ కార్యక్రమంగా చేయడంలో ఎంతో దూరం వెళతాయన్నారు. సరెండర్ విలువ నియమనిబంధనలలో మార్పుతో ఈ సంవత్సరం మొదలయింది మరియు జిఎస్టి మినహాయింపు మరియు బీమా సుగమ్ పోర్టల్ ఆవిష్కరణతో అది తన అభివృద్ధి మార్గాన్ని కొనసాగించిందన్నారు.

ప్రస్తుతం, జీవిత బీమాకు డిమాండ్ అనేది ప్రధానంగా రక్షణ, ఆన్యుయిటీలు మరియు పొదుపు ఉత్పాదనల వ్యాప్తంగా విస్తరించి ఉందని, ఇంకా మరిన్ని ఎక్కువ కుటుంబాలు రక్షణ మరియు రిటైర్మెంట్ పరిష్కారాలకు ప్రాధాన్యత ఇస్తున్న కారణంగా, ఈ ఉత్పాదనలు ఆర్థిక భద్రతను అందిస్తూ ఉండటాన్ని మనం చూస్తూనే ఉంటామన్నారు. ఈ పర్యవసాన ఫలితంగా, బీమా సంస్థలు మెరుగైన ఇంకా మరింత ఘనమైన ఉత్పాదనలను అందించే ఆవిష్కరణలను 2026 సంవత్సరం చవి చూడవచ్చు అన్నారు.

ఎఫ్డిఐ నియమ నిబంధనల సడలింపు అనంతరం రాబోయే ఏడాది మరిన్ని అంతర్జాతీయ అగ్రగామి సంస్థలు మార్కెట్లోకి ప్రవేశించడాన్ని చూడవచ్చు అని చెప్పారు. మార్కెట్లో మరిన్ని అగ్రగామి సంస్థలు ప్రవేశించడం వల్ల బీమా రంగం ఆ ఉత్తేజాన్ని సద్వినియోగం చేసుకొని జీవిత బీమా పరిష్కారాలను మరింత సమర్థవంతంగా అందించడానికి వీలు కలుగుతుందన్నారు. సానుకూలమైన నిబంధనాయుత వాతావరణం, డిజిటల్ టెక్నాలజీలో పురోగతి, ఇంకా పెరిగిన వినియోగదారుల అవగాహన 2026 సంవత్సరంలో జీవిత బీమాలో సుస్థిరమైన మరియు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు వీలు కల్పిస్తాయని చెప్పారు.

## నూతన సంవత్సర వేడులక వేళ జపాన్‌లో విషాదం

టోక్యో, డిసెంబర్ 31: జపాన్లో భూకంపం సంభవించింది. తూర్పు నోడా ప్రాంతంలోని తీరంలో భూమి కంపించినట్లు అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 6.0గా నమోదైందని, 19.3 కి.మీ లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సమయంలోనే భూమి కంపించడం అక్కడి వారిని కలవరపాటుకు గురిచేసింది. ఈ నెల 8వ తేదీన జపాన్ తూర్పు తీరంలో 7.5 తీవ్రతతో భూకంపం వచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో పలు ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు జారీ చేయగా.. వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అనంతరం 12వ తేదీన 6.7 తీవ్రతతో మరోసారి భూమి కంపించింది.

# ఉక్రెయిన్లో బఫర్ జోన్ విస్తరణకు పుతిన్ ఆదేశాలు

### రష్యా జనరల్ వాలేరి గెరసిమోవ్

మాస్కో, డిసెంబర్ 31 : కొన్ని రోజులుగా ఉక్రెయిన్‌పై భారీగా విరుచుకుపడుతున్న రష్యా తాజాగా ఆ దేశంపై మరిన్ని చర్యలకు ఉపక్రమించింది. ఉక్రెయిన్‌కు చెందిన భూభాగాన్ని మరింత ఆక్రమించుకోవడానికి చర్యలు చేపట్టింది. వచ్చే ఏడాదిలో ఉక్రెయిన్‌లో బఫర్ జోన్ పెంచమని తమ దేశాధ్యక్షుడు పుతిన్ ఆదేశించినట్లు రష్యా జనరల్ వాలేరి గెరసిమోవ్ వెల్లడించారు. దీంతో రష్యా దళాలు సుమీ, ఖర్కీవ్ ప్రాంతాల్లోని గ్రామాలను ఆక్రమించుకుంటూ మరింత ముందుకుసాగడానికి ప్రయత్నిస్తున్నాయన్నారు. ఇటీవల పుతిన్ ఇంటిపై డ్రోన్లతో దాడికి ఉక్రెయిన్ ప్రయత్నించిన వేళ ఈ ఆదేశాలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా రష్యా జనరల్ వాలేరి గెరసిమోవ్ వ్యాఖ్యలపై ఉక్రెయిన్ ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు.

సరిహద్దుల్లో ఉక్రెయిన్ చొరబాట్లకు అవకాశం ఉండటంతో సరిహద్దుల వెంబడి 'భద్రతా బఫర్ జోన్'ను ఏర్పాటుచేయాలని గతంలో పుతిన్ తమ సైన్యాన్ని ఆదేశించారు. కానీ ఆ జోన్ ఎక్కడివరకు ఉంటుందనే విషయంపై అధికారులకు స్పష్టతనివ్వలేదు. అనంతరం ఉక్రెయిన్ ఈశాన్య సుమీ ప్రాంతంలోని నాలుగు సరిహద్దు గ్రామాలను మాస్కో సీజ్ చేసింది. తాజాగా ఇచ్చిన ఆదేశాల్లో సరిహద్దుల్లోని బఫర్ జోన్లను మరింత విస్తరించాలని పుతిన్ సూచించడం గమనార్హం. మరోవైపు ఇరుదేశాల మధ్య శాంతిఒప్పంద చర్చలు జరుగుతున్నా కీవ్-మాస్కో దాడులు కొనసాగిస్తూనే ఉన్నాయి. ఇటీవల ఉక్రెయిన్ మొత్తం 91 దీర్ఘశ్రేణి డ్రోన్లను రష్యాపై ప్రయోగించినట్లు ఉక్రెయిన్ విదేశాంగశాఖ మంత్రి లవ్రోవ్ తెలిపారు.





# అవినీతిలో రెవెన్యూ ఫస్ట్

## వ్యవ'సాయం'లో చేతివాటం

- 2025లో 199 ఏసీబీ కేసులు నమోదు
- 273 మంది అవినీతి పరుల అరెస్ట్
- ఆదాయానికి మించి ఆస్తులపై 15 కేసులు
- వార్షిక నివేదిక విడుదల చేసిన ఏసీబీ డీజీ చారుసిన్హా

హైదరాబాద్,డిసెంబర్ 31(మనం, ప్రత్యేకప్రతినిధి): సర్కారు ఉద్యోగాలు వెలగబెడుతూ నెలకు లక్షలాది రూపాయలు వేతనాలు అందుకుంటూ లంచాలకు అర్రులు చాస్తున్న అవినీతి పరులను ఏసీబీ అధికారులు వెంటాడుతున్నారు. లంచాలు అందనిదే ఫైళ్లను కదలనివ్వమని అడ్డదారుల్లో ఆర్జిస్తున్న అక్రమార్కుల అవినీతికి కళ్లెం వేస్తున్నారు. లంచాల మొత్తాల కోసం ఏజెంట్లను నియమించుకుని పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్న లంచావతారుల భరతం పడుతున్నారు. ఈ నేపథ్యంలో 2025లో రాష్ట్రవ్యాప్తంగా 273మంది అవినీతి పరులు లంచాలు మెక్కి ఏసీబీకి చిక్కి కటకటాలపాలయ్యారు. మరో 15మంది ప్రభుత్వ అధికారులు ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టి ఏసీబీకి పట్టుబడ్డారు. ఈక్రమంలో 2025 సంవత్సరంలో తెలంగాణ యాంటీ కరప్షన్ బ్యూరో 199 కేసులు నమోదు చేసి 273 మంది నిందితులను అరెస్ట్ సినట్లు ఏసీబీ డీజీ చారు సిన్హా వెల్లడించారు. ఈ మేరకు ఆమె బుధవారం 2025 ఏసీబీ వార్షిక నివేదికలను విడుదల చేశారు. రాష్ట్రంలో 157 ఏసీబీ ట్రాప్ కేసుల్లో 224 మంది అరెస్ట్ అయ్యారని వీరిలో 176 మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని పేర్కొన్నారు. అలాగే 15 అక్రమాస్తుల కేసుల్లో రూ.96.13 కోట్లు వెలికి తీశామని, 54 ఆకస్మిక తనిఖీలు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, ఆర్టీఏ చెక్ పోస్టులపై దాడులు నిర్వహించామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 115 మంది నిందితులపై కేసులు పెట్టేందుకు ప్రభుత్వ అనుమతులు ఇచ్చిందని ఏసీబీ డీజీ చారు సిన్హా తెలిపారు.

**రెవెన్యూ ఫస్ట్ :**

తెలంగాణలో అవినీతి కేసులలో పట్టుబడిన నిందితులలో రెవెన్యూ శాఖకు చెందిన వారు ముందంజలో ఉన్నారు. వెరసి ప్రభుత్వ శాఖలలో అడ్డదారిలో రెవెన్యూ శాఖ అధికారులు అక్రమ సంపాదనలో రికార్డులు సృష్టించారు. నీటి పారుదల శాఖ, రెవెన్యూ విభాగాల్లో అత్యధికంగా లంచం కేసులు వెలుగుచూశాయి. భూముల వ్యవహారాలు, ప్రాజెక్టుల బిల్లుల క్లియరెన్స్ కోసం సామాన్యులను వేధించిన అధికారులు ఏసీబీ వలలో చిక్కారు. ఇటీవల రవాణా శాఖలో జరిగిన సోదాలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం విదితమే. ఒకే అధికారి వద్ద వందల కోట్ల అక్రమాస్తులు బయటపడటం అధికారులనే విస్మయానికి గురిచేసింది. కేవలం లంచం మాత్రమే కాకుండా.. అక్రమంగా కోట్లు కూడబెట్టిన 15 మంది పైగా ఉన్నతాధికారులపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు నమోదయ్యాయి. వీరిలోనూ రెవెన్యూ శాఖకు చెందిన వారుండటం విచారకరం. ఆదాయానికి మించి ఆస్తుల కేసులలో నిందితుల నుంచి కేజీల కొద్దీ బంగారం, భారీగా నగదు, స్థిర ఆస్తులను ఏసీబీ సీజ్ చేసినట్లు తెలిపింది.

**కాల్..చేస్తే పట్టేస్తాం :**

రాష్ట్రంలో ఏసీబీ ట్రాప్ కేసుల్లో 2025లో రూ.57.17 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ డీజీ చారు సిన్హా తెలిపారు. ఆయా మొత్తాలలో బాధితులకు రూ.35.89 లక్షలు తిరిగి చెల్లించినట్లు పేర్కొన్నారు. ఇదిలావుండగా ఏసీబీ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా ఆధ్వర్యంలో డిసెంబర్ 3 నుంచి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాలు నిర్వహించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. అవినీతి అధికారులపై ఫిర్యాదుల కోసం క్యూర్ కోడ్ కంప్లైంట్ సిస్టమ్ ప్రారంభించామని దూర ప్రాంతాల ప్రజలకు సులభంగా ఫిర్యాదు చేసే అవకాశం కల్పించినట్లు వివరించారు. అవినీతిలో కొత్త దారులు తొక్కుతున్న అక్రమార్కులను ఏరివేసేందుకు ఏసీబీ సిబ్బంది శిక్షణపై ప్రత్యేక దృష్టి సారించామని, ఇందులో భాగంగా 73 మంది అధికారులకు ప్రాథమిక ఇండక్షన్ శిక్షణ అందించారని తెలిపారు. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు కాల్ చేయాలని, వాట్సాప్ నెంబర్: 9440446106, ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్) ద్వారా కూడా ఫిర్యాదు అవకాశం ఉందన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ డీజీ చారు సిన్హా తెలిపారు. 2025లో అవినీతిలో రెవెన్యూ శాఖ తొలిస్థానంలో ఉండగా వ్యవసాయ, ఇరిగేషన్, పోలీస్ శాఖల్లోనే లంచం కేసులు ఎక్కువగా వెలుగుచూశాయని ఏసీబీ రికార్డులు చెబుతున్నాయి. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో దాదాపు రూ. 58 కోట్ల విలువైన డాక్యుమెంట్లను సీజ్ చేశామని, వాటి విలువ బహిరంగ మార్కెట్ విలువ రూ. 1,000 కోట్లకు పైనే ఉంటుందని అంచనా వేశారు. అవినీతి పరుల సమాచారాన్ని 1064 టోల్ ఫ్రీ నంబరుకు తెలియజేస్తే వారి భరతం పడతామని ఏసీబీ డీజీ చారు సిన్హా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

**విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ :**

రాష్ట్రవ్యాప్తంగా విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం 2025లో నిర్వహించిన తనిఖీలలో గణనీయమైన విజయాలను నమోదు చేసిందని ఆ శాఖ డైరెక్టర్ జనరల్ షికా గోయెల్ పేర్కొన్నారు. పన్ను ఎగవేతను గుర్తించడం, రాబడిని తిరిగి పొందడం మరియు అక్రమాలను నిరోధించడంలో ఈ విభాగం కీలక పాత్ర పోషించిందన్నారు. ఈక్రమంలో 2025లో 292 కేసులకు సంబంధించి 480 విచారణలు జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామన్నారు. అలాగే రూ. 228.31 కోట్ల పన్ను ఎగవేతను గుర్తించి రూ.213.58 కోట్లను వసూలు చేసి ప్రభుత్వ ఖజానాకు జమ చేయడం జరిగిందన్నారు. వాహన తనిఖీలకు సంబంధించి 203 రూట్ చెక్‌ల ద్వారా 18,137 వాహనాలను తనిఖీ చేసి 3,994 కేసులు నమోదు చేశామన్నారు. ఈ నేపథ్యంలో ఆయా కేసులకు సంబంధించి రూ. 12.51 కోట్ల జరిమాన, ట్యాక్స్‌లను వసూలు చేశామని వివరించారు. అలాగే పౌర సరఫరాల శాఖ పరిధిలోని రేషన్ షాపులకు సంబంధించి 451 తనిఖీలు నిర్వహించి 53 సెక్షన్ కింద దాదాపు 70 కేసులు నమోదు చేశామన్నారు. రాష్ట్రంలో అనుమతిలేని వాహనాలు, నిత్యవసర వస్తువుల కల్తీలపైనా దాడులు నిర్వహించి దాదాపు 100 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. రైతులను మోసగించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామని, ఇందులో భాగంగా పత్తి, వరి విత్తనాల, యూరియా పంపిణీలోని అక్రమాలపై ఆకస్మిక తనికీలు చేపట్టామన్నారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం, అక్రమాలకు సంబంధించి సమాచారాన్ని 14432 టోల్-ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ షికా గోయెల్ విజ్ఞప్తి చేశారు.

**రైల్వేలో 2,607 కేసులు :**

సికింద్రాబాద్ రైల్వే పోలీస్ పరిధిలో ఈ ఏడాది నేరాల సంఖ్య తగ్గిందని సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ చందనాదీప్తి వెల్లడించారు. ఈక్రమంలో 2025 వార్షిక నివేదికను ఆమె బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాది 2,607 కేసులు నమోదు చేశామని, అలాగే 500 మంది చిన్నారులను రక్షించామని తెలిపారు. కాగా 2025లో రైలు ప్రమాదాలలో 1,317 మంది చనిపోయారని, ఆత్మహత్యలు జరిగే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో ఫెన్సింగ్ ఏర్పాటు చేశామన్నారు.



## మహారాష్ట్ర డీజీపీగా 26/11 హీరో

ముంబై, డిసెంబర్ 31: మహారాష్ట్ర నూతన డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి సదానంద్ దాతేను నియమిస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత డీజీపీ రష్మీ శుక్లా జనవరి 3న పదవీ విరమణ చేయనుండగా.. అదే రోజు దాతే బాధ్యతలు చేపట్టనున్నారు. 26/11 ముంబయి దాడుల్లో వీరోచిత పోరాటం చేసిన ఈ సీనియర్ ఐపీఎస్ రాష్ట్ర డీజీపీగా రెండేళ్లపాటు కొనసాగనున్నారు. 1990 బ్యాచ్కు చెందిన ఐపీఎస్ అధికారి సదానంద్ దాతే.. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్గా విధులు నిర్వహిస్తున్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చిన మహారాష్ట్ర ప్రభుత్వం.. ఆయన్ను రాష్ట్ర కేడర్కు బదిలీ చేయించుకుందతి. నాటి 26/11 ముంబయి దాడుల్లో వీరోచిత పోరాటం చేసినందుకు గాను గతంలో దాతేను రాష్ట్రపతి పతకం వరించింది. మహారాష్ట్ర ఏటీఎస్ చీఫ్గా పనిచేసిన ఆయన.. సీబీఐ, సీఆర్పీఎఫ్లలోనూ పలు హోదాల్లో సేవలందించారు. పుణె విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు.



## టీటీడీకి రూ.కోటి విరాళం

తిరుమల, డిసెంబర్ 31,మనం న్యూస్: గుంటూరుకు చెందిన విజ్ఞాన్స్ విద్యా సంస్థల అధినేత లావు రత్తయ్య బుధవారం టీటీడీ శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందించారు.ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.



## నిర్విరామంగా శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలు

తిరుమల, డిసెంబర్ 31,మనం న్యూస్: తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు వైకుంఠ నిర్విరీమంగా కొనసాగుతున్నాయి. ఈ డిప్ ద్వారా భక్తులకు ముందుగానే టికెట్లు కేటాయించారు. దీంతో కుటుంబ సమేతంగా తరలివచ్చి శ్రీవారిని భక్తులు సులువుగా దర్శించుకుంటున్నారు. సినీ, రాజకీయ ప్రముఖులు సైతం భారీగా తరలివచ్చి స్వామివారి సేవలో పాల్గొంటున్నారు. వైకుంఠ ద్వార దర్శనం చేసుకుని తరించిపోతున్నారు. అలాగే కానుకలు సైతం భారీగా సమర్పిస్తున్నారు.

# అంబరాన్నంటిన మదనపల్లి జిల్లా విజయోత్సవ సంబరాలు..

- హాజరైన ఎమ్మెల్యేలు కిషోర్ కుమార్ రెడ్డి, షాజహాన్ బాషా
- కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా ప్లేకార్డుల ప్రదర్శన
- వేలాదిగా తరలివచ్చిన ప్రజలు, విద్యార్థి,యువత, మహిళలతో కిక్కిరిసిన పుర వీధులు

మదనపల్లె, డిసెంబర్ 31, మనం న్యూస్: మదనపల్లి కేంద్రం గా జిల్లా ఆవిర్భావమైన శుభ సందర్భంగా మదనపల్లి శాసనసభ్యులు యం.షాజహాన్ భాషా ఆధ్వర్యంలో బుధవారం విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు.స్థానిక పుంగనూరు రోడ్డులోని మిషన్ కాంపౌండ్ నుంచి మొదలైన విజయోత్సవ ర్యాలీకి మదనపల్లె నియోజకవర్గంతో పాటు పరిసర నియోజకవర్గాల నుంచి కూడా పెద్ద ఎత్తున కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు,స్వచ్ఛంద సేవా సంస్థలు,ప్రజలు,విద్యార్థులు,మహిళలు,యువత హాజరై పాలుపంచు కున్నారు. దశాబ్దాల కలగా మిగిలిన మదనపల్లి ప్రజల చిరకాల కోరికను కూటమి ప్రభుత్వం నెరవేర్చుతూ అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లెను ఏర్పాటు చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలుపుతూ పెద్ద ఎత్తున మహిళలు,స్వచ్ఛంద సంస్థలు, తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు,కార్యకర్తలు,ప్రజలతో కలిసి ర్యాలీ ముందుకు సాగింది.ఇందులో భాగంగా మిషన్ కాంపౌండ్ నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం మీదుగా వాల్మీకి సర్కిల్,టౌన్ బ్యాంక్ సర్కిల్,అవెన్యూ రోడ్డు,బెంగళూరు బస్టాండు అనిబిసెంట్ సర్కిల్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు ముందుకు సాగింది.

ఇందులో భాగంగా అని బిసెంటుకు మదనపల్లి జిల్లా కేంద్రంగా రూపాంతరం చెందిన నేపథ్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి విచ్చేసి,ప్రదర్శనలో భాగస్వాములు కావడం జరిగింది.ఈ సందర్భంగా కిషోర్ కుమార్ రెడ్డి,షాజహాన్ బాషాలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తోందని,దశాబ్దాల కల మదనపల్లె జిల్లా కలను నెరవేర్చడమే ఇందుకు నిదర్శనమన్నారు. చారిత్రాత్మక మదనపల్లె జిల్లా ఏర్పాటు రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయమన్నారు.మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు,పుంగనూరు నియోజకవర్గ వర్గాల ప్రజలకు ఒక పండుగ రోజన్నారు.నూతన సంవత్సరంలో అడుగు పెడుతున్న వేళ మదనపల్లి జిల్లా అభివృద్ధి పథంలో నడవాలని ప్రజల తరపున వారు ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు పఠాన్ ఖాదర్ ఖాన్,1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు నాగూర్ వలి,మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్,విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు,ఆర్.జె.వెంకటేష్,నవీన్ చౌదరి,జంగాల వెంకటరమణ,రెడ్డి షంషీర్,గంగారపు రామూర్తి నాయుడు,రామిశెట్టి కృష్ణ (కమలామ్రి),జనసేన దారం అనిత,బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకటరమణారెడ్డి, మోడెం సిద్ధప్ప,రాటకొండ శ్రీనివాస నాయుడు,కొరముట్ల నాగరాజు,కంచర్ల చింటూ,రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు తలారి రాధమ్మ,బీదం గురునాథ్ యాదవ్,జీవి నాయుడు,మండిపల్లి మధుసూదన్ రెడ్డి,జెసిబి వేణు,బాలమాలి శేఖర్,రెడ్డి రాయల్, మంజునాథ్, ఎంఎస్పీ జాతీయ నాయకులు నరేంద్రబాబు,ముత్తరాశి హరికృష్ణ,పెద్దసంఖ్యలో కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..


# తిరుమలలో టీటీడీ చైర్మన్ తనిఖీలు

తిరుమల, డిసెంబరు 31 మనం న్యూస్ : తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతున్న నేపథ్యంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు బుధవారం సాయంత్రం శ్రీవారి ఆలయ ప్రాంగణం, లడ్డూ కౌంటర్ల వద్ద తనిఖీలు నిర్వహించారు. టీటీడీ కల్పించిన సౌకర్యాలపై శ్రీవారి ఆలయం వద్ద వైకుంఠ ద్వార దర్శనం చేసుకుని వెలుపలకు వచ్చిన భక్తులతో స్వయంగా మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు. దర్శన క్యూలైన్లలో ఎలాంటి అసౌకర్యానికి తావు లేకుండా టీటీడీ ఏర్పాట్లు చేసిందని భక్తులు చైర్మన్ వద్ద సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం లడ్డూ కౌంటర్ వద్దకు చేరుకున్న చైర్మన్ లడ్డూ విక్రయాలు, సిబ్బంది పనితీరును పరిశీలించి భక్తుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. లడ్డూ రుచి, నాణ్యత అద్భుతంగా ఉందని, కావాల్సినన్ని లడ్డూలు దొరుకుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా అధికారులు వైకుంఠ ద్వార దర్శనాల సందర్భంగా రోజుకు 4.80 లక్షల లడ్డూలను తయారు చేస్తున్నట్లు చైర్మన్ కు వివరించారు. అన్ని కౌంటర్లు తెరిచి ఉంచి ఎలాంటి జాప్యం లేకుండా భక్తులకు లడ్డూలు విక్రయించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో టీటీడీ బోర్డు సభ్యులు శాంతా రామ్, నరేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



- జిల్లాలో 2.67 లక్షల మందికి రూ. 115.17 కోట్లు పెన్షన్ల పంపిణీ

కుప్పం, డిసెంబర్ 31 మనం న్యూస్ చిత్తూరు జిల్లా లో జనవరి నెలకు సంబంధించి సామజిక పెన్లను 2 లక్షల 67 వేల 481 మంది పెన్షన్ దారులకు రూ. 115.17 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.శాంతిపురం మండలం దండికుప్పం గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కడా పి డి తో కలసి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రతీ నెల ఏ సమయానికి పెన్షన్ తీసుకుంటున్నారా? అని లబ్దిదారులను అడిగారు. సచివాలయ సిబ్బంది ప్రతీ నెల 1వ తేదీ ఉదయమే తమకు పెన్షన్ అందిస్తున్నారని, ఒకొక్క సారి ఒక రోజు ముందుగానే పెన్షన్ అందిస్తున్నారన్నారు.అదేవిధంగా ఈ నెల కూడా ఒకరోజు ముందుగానే బుధవారం తమకు పెన్షన్ అందిస్తున్నారని తమ ఆనందాన్ని తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి పెన్షన్లను ఒక రోజు ముందుగానే డిసెంబర్, 31 వతేదీ ఉదయం 7 గంటల నుండి పెన్షన్ దార్లకు అందిస్తున్నామన్నారు.31వ తేదీనే నూరు శాతం పెన్షన్ అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. పెన్షన్ ను తప్పనిసరిగా లబ్ధిదారుల ఇళ్ల వద్దే పంపిణీ చేయాలనీ, ఇంటి వద్ద పంపిణీ చేయకపోతే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు.31వ తేదీన తీసుకోని వారికి జనవరి 2 వ తేదీన అందించడం జరుగతుందన్నారు.పెన్షన్ల పంపిణీకి జిల్లా రెవెన్యూ మరియు సచివాలయ సిబ్బంది ద్వారా అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరాజు, తాసిల్దార్ ప్రకాష్ బాబు,ఎంపీడీవో ఏ పీ ఆర్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ బిల్లుపై స్పందించండి

- 'సుప్రీం'లో పిటిషన్ వేయాలి
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,డిసెంబర్ 31(మనం, ప్రత్యేక ప్రతినిధి): రాష్ట్రపతి వద్ద బీసీ రిజర్వేషన్ బిల్లు పెండింగ్‌లో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సూచించారు. తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు సంవత్సరం కాలంగా రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండటంపై కవిత ఆందోళన వ్యక్తం చేశారు. ఈక్రమంలో బుధవారం కవిత జాతీయ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోందన్నారు. ఈ తరుణంలో తెలంగాణలోని 52 శాతం బీసీ జనాభా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి బిల్లు ఆమోదం పొందేలా చూడాలని, ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలన్నారు. ఏడాది కాలంగా బిల్లు పెండింగ్‌లో ఉండటం బీసీల హక్కులకు భంగం కలిగించడమేనని, ఈ విషయంలో ప్రభుత్వం జాప్యం చేయకుండా న్యాయపోరాటం చేయాలని కవిత నొక్కి చెప్పారు. మున్సిపల్ ఎన్నికలకు ముందే రిజర్వేషన్ల ప్రక్రియను స్పష్టం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.



# అన్వేష్‌ను దేశద్రోహిగా ప్రకటించాలి

- పంజాగుట్టలో నటి కరాటే కళ్యాణి ఫిర్యాదు
- ఖమ్మంలోనూ మరోకేసు నమోదు



హైదరాబాద్,డిసెంబర్ 31(మనం,ప్రత్యేకప్రతినిధి) : హిందూ దేవతలను దూషించిన అన్వేష్ పై దేశద్రోహం కేసు నమోదు చేయడంతో పాటు దేశద్రోహిగా ప్రకటించాలని సినీనటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యాణి డిమాండ్ చేశారు. ఈక్రమంలో హిందూ,ముస్లింల మధ్య గొడవలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన అన్వేష్‌పై ఆమె పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేసింది. దీంతో పంజాగుట్ట పోలీసులు అన్వేష్‌పై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. అనతికాలంలో అన్వేష్ కి నోటీసులు జారీ చేయనున్నామని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా కరాటే కల్యాణి కీలక వ్యాఖ్యలు చేశారు. అన్వేష్ ను అన్ సబ్ స్క్రైబ్ చేయాలని, .హిందూ, ముస్లిం గొడవలను అతడు రెచ్చగొడుతున్నాడని మండిపడ్డారు. ఇంత నీచంగా మాట్లాడుతున్న అన్వేష్ కు 2.5 మిలియన్ సబ్ స్క్రైబర్స్ ఇచ్చింది మనమేనని, అన్వేష్ కు వస్తున్న ప్రతి రూపాయి మన దేశం నుంచి, ముఖ్యంగా తెలుగు వారి నుంచే వస్తోందన్నారు. కాబట్టి వెంటనే అతడి ఛానల్ ను అన్ సబ్‌స్క్రైబ్ చేయాలన్నారు. కాగా అన్వేష్‌పై ఇప్పటికే రెండు కేసులు నమోదయ్యాయి. అతడిని భారత్ కు రప్పించాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అతడిని దేశద్రోహిగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాయని కళ్యాని తెలిపారు. ఇదిలావుండగా అన్వేష్‌పై ఖమ్మంలోని ఖానాపురంహవేలి ఠాణాలోనూ ఇప్పటికే కేసు నమోదైంది. విశాఖపట్టణానికి చెందిన అన్వేష్ విదేశాల్లో ఉంటూ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా హిందువులు పూజించే సీతాదేవి, ద్రౌపదీదేవిలపట్ల అసభ్యంగా ఇటీవల అతడు వీడియో విడుదల చేశాడు. దానవాయిగూడేనికి చెందిన జి.సత్యనారాయణరావు అనే వ్యక్తి ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసు అధికారి వివరించారు.

# అయ్యప్ప స్వామి మండల దీక్షలు ప్రారంభం: హాజరైన ఉప్పల

రంగారెడ్డి డిసెంబర్ 31 (మనం న్యూస్) సెంట్రల్ సెన్సార్ బోర్డ్ మెంబర్, ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మొగుళ్ళపల్లి ఉపేందర్ గుప్త గురుస్వామి (27వ మాలాధారణ) , అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో దాస ఆంజనేయ స్వామి దేవాలయం నాగేశ్వర్ రావు నగర్ కాలనీ జూజూ నిర్వహిస్తున్న 41 రోజుల మండల దీక్షల కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ప్రముఖ సామాజిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో టి పీసీసీ ప్రధాన కార్యదర్శి ,అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భక్తి, నియమ నిష్ఠలతో కూడిన అయ్యప్ప స్వామి మండల దీక్షలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు యువతను సన్మార్గంలో నడిపించేందుకు దోహదపడతాయని తెలిపారు. అన్నప్రసాద వితరణ లో పాల్గొని అన్నప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# 'కరోన' కరెన్సీ కురిపించింది

- కోవిడ్‌లోనే ఐబొమ్మకు ఆదరింపు
- మూడేళ్లలో రూ.13 కోట్లు ఆర్జన
- ఐ బొమ్మ రవి కేసులో కీలక అంశాలు



హైదరాబాద్,డిసెంబర్ 31 (మనం, ప్రత్యేక ప్రతినిధి): కరోన కష్టకాలంలో తనకు మాత్రం కాసుల వర్షం కురిసిందని ఐబొమ్మ కేసులో నిందితుడు రవి పోలీసుల విచారణలో వెల్లడించాడు. ఈక్రమంలో ఐబొమ్మ రవి పైరసీ రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు కీలక విషయాలను ప్రస్తావించారు. ముఖ్యంగా కరోన కాలంలో పైరసీతో రూ. 13 కోట్ల 40 లక్షలు వచ్చాయని రవి పోలీసుల కస్టడీ విచారణలో ఒప్పుకున్నాడు. నిందితుడు రవికి ఉన్న 7 బ్యాంకు ఖాతాల్లో ఈ మొత్తం సొమ్ము డిపాజిట్ అయ్యిందని, ఆన్‌లైన్ బెట్టింగ్ యాడ్స్ ద్వారా ఒకసారి ఏకంగా ఒక కోటి 78 లక్షలు ఆర్జించినట్లు తేలింది. అయితే ట్యాక్స్ ఇబ్బందులు రాకూడదని తన సోదరి చంద్రికకు రూ. 90 లక్షలు పంపాడని, అలాగే లావాదేవీలు మొత్తాన్నీ విదేశీ కరెన్సీ రూపంలోనే చేశాడని పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఓ విదేశీయుడి ద్వారా ట్రేడ్ మార్క్ లైసెన్స్ పొందిన రవి రెండురకాలుగా సినిమాకు కొనుగోలు చేశాడని పోలీసుల కస్టడీ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. లావాదేవీలన్నీ డాలర్ల రూపంలోనే చేశాడని, ఆన్‌లైన్ బెట్టింగ్, పైరసీ ద్వారా వచ్చిన డబ్బుతో జల్సాలు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఇక ఒక్కో సినిమాకు క్యామ్ కార్డర్ ప్రింట్‌కు 100 డాలర్ల నుంచి 200 డాలర్లను రవి చెల్లించాడని పోలీసులు అంటున్నారు. కోవిడ్ కాలంలోనే ఆన్‌లైన్‌లో సినిమాలు చూసే వారి సంఖ్య పెరగడంతో తన పైరసీ బిజినెస్ మెరుగుపడిందని రవి పోలీసులకు వివరించాడు. అయితే.. పైరసీ, బెట్టింగ్ విషయాలను పక్కదారి పట్టించేందుకు రవి ప్రయత్నించి దొరికిపోయినట్లు పోలీసులు పేర్కొంటున్నారు.

# ప్రజలు ఆర్టిఏ సేవలు వినియోగించుకోవాలి



రంగారెడ్డి డిసెంబర్ 31 (మనం న్యూస్) మలక్ పేటలోని హైదరాబాద్ తూర్పు జోన్ ఆర్టిఏ కార్యాలయం మలక్పేట్, బి-బ్లాక్ పార్క్ సమీపంలోని ప్రభుత్వ క్వార్టర్స్, బి37 నుండి బి44 నంబర్లకు మార్చబడిందని జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రమేష్ తెలిపారు. బుధవారము నూతన ఆర్టీవో కార్యాలయాన్ని మలక్ పేట్ ఆర్టీవో కిష్టయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రజలు దరఖాస్తుదారులు తమ పనుల నిమిత్తం కొత్త కార్యాలయాన్ని సందర్శించాలని కోరారు. ప్రజలందరూ సహకరించి ప్రభుత్వ సేవలు పొందాలని అన్నారు.

# ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

- రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల



ఖమ్మం, డిసెంబర్ 31(మనం న్యూస్): ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలందరికీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2026 కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబం సిరిసంపదలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# హెచ్‌ఎం రాయల హనుమంతరావు ఉద్యోగ విరమణ

- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ


దమ్మపేట డిసెంబర్ 31(మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల హనుమంతరావు ఉద్యోగ విరమణ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. సుదీర్ఘ కాలం పాటు విద్యారంగానికి అంకితభావంతో సేవలందించిన హనుమంతరావు,కి గ్రామస్థులు, ఉపాధ్యాయ వర్గం ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవప్రదమైనదని, సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే కీలక బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. రాయల హనుమంతరావు,తన సేవా కాలంలో అనేక తరాల విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చారని, గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చారని ఎమ్మెల్యే ప్రశంసించారు. విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, దేశభక్తి వంటి అంశాలను విద్యార్థులలో నాటిన ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు.పదవి విరమణ అనంతరం కూడా హనుమంతరావు,విద్యా రంగానికి తమ అనుభవాన్ని అందిస్తూ, మార్గదర్శకులుగా నిలవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా రాయల హనుమంతరావు,ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా ఆయన సేవలను గుర్తుచేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, హనుమంతరావు ప్రధానోపా ధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి పాఠశాలలో విద్యా ప్రమాణాలు గణనీయంగా పెరిగాయని తెలిపారు.విద్యార్థుల హాజరు, ఫలితాలు మెరుగుపడటంతో పాటు, పాఠశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆయన విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, గ్రామస్తులు మాట్లాడుతూ, హనుమంతరావు విద్యా సేవలతో పాటు గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొన్నారని,గ్రామానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. గ్రామంలో ఎందరో విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించడానికి ఆయన ప్రోత్సాహం ఎంతో దోహదపడిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయుడికి శుభాకాంక్షలు తెలిపారు.

# క్రియాశీల సంసిద్ధతే విజయ రహస్యం



ఆధునిక సమాజానికి ఈ ఏడాది మార్పు, ఆలోచనల మారునకు ఆరంభం. రేపటి భవిష్యత్తు ఎలా ఉంటుందో అన్న బెంగ ఈ రోజున వ్యక్తులను మాత్రమే కాదు, వ్యవస్థలను, సమాజాలను, దేశాలను కూడా వెంటాడుతోంది. మారుతున్న కాలం, వేగంగా దూసుకుపోతున్న సాంకేతిక విప్లవం, కృత్రిమ మేధ ప్రాభవం, రాజకీయ-ఆర్థిక ఒడిదుడుకులు, సామాజిక మార్పులు ఇవన్నీ కలిసి మనలో అనిశ్చితిని పెంచుతున్నాయి. కానీ 2026 నూతన సంవత్సరం తలుపు తట్టే వేళ ఒక విషయం స్పష్టంగా అర్థం చేసుకోవాలి. భవిష్యత్తుకు భయపడాల్సిన అవసరం లేదు. దానికి సిద్ధపడాల్సిన అవసరం మాత్రమే ఉంది. ఏడాది మారిందంటే కేవలం క్యాలెండర్ పేజీలు మారడమే కాదు. మన ఆలోచనలు, మన ప్రణాళికలు, మన జీవన దృక్పథం మారాల్సిన సమయం ఇది. ఉద్యోగాలు, ఆదాయాలు, ఆరోగ్యం, కుటుంబ పరిస్థితులు కాలాను గుణంగా పరీక్షించబడుతూనే ఉంటాయి. అదే సమయంలో మనల్ని మనమే సమీక్షించుకునే అవకాశం కూడా నూతన సంవత్సరం ఇస్తుంది. 2026 మనకు ఏమిస్తుందో కాదు? మనం 2026కి ఎంత మేరకు సిద్ధంగా ఉన్నామో అనేది ముఖ్యం.

ప్రపంచంలో అత్యంత కష్టమైన పనులు మూడే మూడు అంటారు. రహస్యాన్ని కాపాడటం, అవమానాన్ని మర్చిపోవటం, కాలాన్ని సద్వినియోగం చేసుకోవటం.ఈ మూడింటిలో అత్యంత కీలకమైనది కాలం. ఎందుకంటే కాలం చేతిలోంచి జారితే తిరిగి పట్టుకోలేం. కాలానికి ఎదురీదే శక్తి రావాలంటే మన జీవిత పునాదిని ప్రణాళికబద్ధంగా పటిష్టం చేసుకోవాలి. ఒక వ్యక్తి గానీ, ఒక సమాజం గానీ జయాపజయాలు సాధించాలంటే, వారు కాలాన్ని ఎలా వినియోగిస్తున్నారన్న దానిపైనే ఆధారపడి ఉంటుంది. కాలాన్ని గౌరవించడం నేర్చుకున్న వ్యక్తికి, సమాజానికి కోరికలు లక్ష్యాలుగా మారతాయి, లక్ష్యాలు విజయాలుగా మారతాయి. వింత ఏమిటంటే! కాలం అమూల్యమైనదని అంటారు. కానీ కాలాన్ని వృథా చేయ డంలో మాత్రం ఎవ్వరూ వెనకాడరు. సమయ పాలన లేని నీతులు...బూడిదలో పోసిన పన్నీరు లాంటివే. గతం మన చేతుల నుంచి జారిపోయింది. భవిష్యత్తు ఇంకా రాలేదు. మన చేతిలో ఉన్నది ఒక్క వర్తమానమే. కూలీ అయినా, కుబేరుడైనా...ప్రతి ఒక్కరికీ రోజుకు 24 గంటలే. ఆ 24 గంటల వినియోగంలోనే విజయమో, పరాజయమో దాగి ఉన్నాయి.ఇక్కడ మరో ముఖ్యమైన అంశం-పోలిక. ఇతరులతో పోల్చుకోవడం కాదు, నిన్నటి తనతో నేటి తనను పోల్చుకోవడమే నిజమైన పురోగతి. నిన్న కంటే ఈ రోజు నేను మెరుగ్గా ఉన్నానా? ఈ ప్రశ్నకు అవుననే సమాధానం వస్తే, అదే విజయానికి మొదటి అడుగు.




భవిష్యత్ కాలం ఒక కుటుంబాన్ని అయినా, ఒక దేశాన్ని అయినా నిలబెట్టేది సంపద ఒక్కటే కాదు. ఆరోగ్యం నైపుణ్యం, సంసిద్ధత, భద్రత-ఈ నాలుగు సమానంగా ఉండటం చాలా అవసరం.

కానీ నేటి వేగవంతమైన సాంకేతిక, ఆర్థిక, రాజకీయ పరిణామాల్లో భద్రతకు అర్థం మారిపోయింది. ఈ మారుతున్న ప్రపంచంలో భద్రత అనేది కేవలం డబ్బుతో కొలవలేని అంశం. మార్పులకు భయపడ కుండా ఎదుర్కొనే సామర్థ్యం పెంపొందించుకోవడమే నిజమైన భద్రత. డబ్బు రావచ్చు...పోవచ్చు. ఉద్యోగం మారొచ్చు. టెక్నాలజీ పాతది పోయి కొత్తది రావచ్చు. రాజకీయాలు మారవచ్చు. కానీ నేర్పు...ధైర్యం, నేర్చుకునే మనసు, మార్పును స్వీకరించే ఆలోచన, మాట్లాడుకుని పరిష్కరించుకునే సంస్కృతి ఉన్న సమాజమే నిజంగా సంసిద్ధమైన సమాజం. భవిష్యత్తు భద్రత నాలుగు స్తంభాలపై నిలబడుతుంది. డబ్బు, ఆరోగ్యం, నైపుణ్యం, సంబంధాలు. ఈ నాలుగు సమపాళ్లల్లో ఉన్నప్పుడే ఒక వ్యక్తి, ఒక కుటుంబం, ఒక సమాజం సుభిక్షంగా ఉంటుంది. సమాజం వ్యవస్థలతో, విధానాలతో నిలబడు తుంది. కానీ వాటికి గౌరవం, మర్యాద, ప్రతిష్ట రావాలంటే మానవీయ విలువలతో కూడిన ప్రవర్తనే ఆధారం. మంచి భవిష్యత్తు అదృష్టం వల్ల కాదు. ఎన్ని విపత్కర పరిస్థితులైనా ఎదుర్కొనే సంసిద్ధత వల్ల సాధ్యమవుతుంది. రేపు ఏమి జరుగుతుందో తెలుసుకోవాలన్న ఆత్రుత అవసరం లేదు. ఏం జరిగినా ఎదుర్కొనే ధైర్యమే అవసరం. కాలం పిరికివాళ్లను మరింత భయపెడుతుంది. ధైర్యవంతులను మాత్రం పరీక్షల ద్వారా తీర్చిదిద్దుతుంది.

2026నూతన ఆంగ్ల సంవత్సరం అడుగిడుతున్న వేళ ఒక విషయం స్పష్టంగా గుర్తుంచుకోవాలి. భయపడితే కాలం శత్రువుగా మారుతుంది. భుజం కలిపితే అదే కాలం మిత్రుడవుతుంది. భవిష్యత్తు మనల్ని భయపెట్టడానికి కాదు... మనల్ని తయారుచేయడానికి వస్తుంది. నూతన ఆంగ్ల సంవత్సరం మనకు ఏమిస్తుందో అనే ప్రశ్న కంటే,2026 కోసం మనం ఎంత సిద్ధంగా ఉన్నామో అనే ప్రశ్నకు సమాధానం వెతుక్కోవాలి. సిద్ధపడిన వారికే రేపటి కాలం వశమవుతుంది. సంసిద్ధత ఉన్నప్పుడే కొత్త సంవత్సరం మనదవుతుంది. అందుకోసం తగిన కార్యాచరణ అవసరం.

**- మేకిరి దామోదర్**
9573666650

## హ్యాపీ న్యూ ఇయర్ 2026!

పాఠం నేర్పని వైఫల్యాలు
నూతన వత్సరాన్ని సృష్టించలేవు
గాయాలను మోసుకుంటూ
కొత్త ఏడాదిలోకి ఎలా అడుగు పెడతావు?
అనుభవాలు పాఠాలు నేర్పకపోతే
కొత్త క్యాలెండర్ నిండా
పాత అనుభూతులే ఎదురవుతాయి!
కొత్త కొత్త ఆలోచనలు
దృశ్యరూపం కట్టకపోతే
కాలం ఒక మురికి కూపం!
ఒకరికి ఒకరు చెప్పుకునే శుభాకాంక్షలు
యాంత్రికమైపోతే కాలానిదేమి తప్పు?
మనుషులు గోడలు నిర్మించుకుంటూ
మైదానాలు కలగంటున్నారు
కరచాలనాలు వట్టి శరీరాలకే
లోపలి అశ్పృశ్యతలు అట్లనే ఉన్నాయి
ఊరికే మూసిని నిందిస్తాం
మన దుర్గంధం మనకు తెలియదు!
కలలు కనడం మానేసి
సూర్యోదయంలా వెలగందే
ఉదయాలు మొలవవు!
హ్యాపీ న్యూ ఇయర్ 2026!!

**- కోట్ల వెంకటేశ్వర రెడ్డి**
9440233261

## శిథిల దృశ్యం

కిటికీలకు ఆవలి వైపున చూడు
అట్టహాసంగా సాగుతున్న అన్యాయాల ఊరేగింపు
గాలిలో కలిసిపోతున్న పసివాడి ఆర్తనాదాలు
ఎవరికీ వినబడని ఒక దీనగాథ!
ఆకలి ఒడ్డున విసిరేయబడ్డ బాల్యం
రాలడానికి సిద్ధమైన కన్నీటి బిందువు
ధనవంతుడి అహంకారపు నవ్వుల మధ్య
నిశ్శబ్ద సమాధిగా మిగిలిన వేదన!
ముసుగులు ధరించిన క్రూర అణచివేతలు
రంగులు మార్చుకుని రాజమార్గాలపై విహారం
మనం మాత్రం సుఖాల గదిలో
గాజు తెరల వెనుక బందీలమయ్యాం!
కిటికీ రెక్కలు తెరిచే ఉన్నా
చూపులకు దొరికేది నీలి ఆకాశమే
శూన్యంలో దాగి ఉన్న ఆర్తనాదాలు
మన చైతన్యానికి అందని దృశ్యాలు!
ఇంకెంత కాలం ఈ నిద్ర?
మనమెప్పుడు మేల్కొంటాం? ఈ ప్రశ్న!

**- రాము కోలా**
9849001201

**ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు**
**manamlekhalu@gmail.com**
**మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.**
**– ఎడిటర్**

# గ్రామీణ భారతంపై పాలకుల నిర్లక్ష్యం



భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని వేదికల మీద వల్లెవేసే పాలకులు, క్షేత్రస్థాయిలో మాత్రం అదే ఆత్మను నలిపేసేలా వ్యవహరిస్తుండటం నేటి సామాజిక విషాదం. ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవాలంటూ సాగుతున్న ఆందోళనలు కేవలం రాజకీయ నిరసనలు మాత్రమే కావు, అవి అణగారిన వర్గాల జీవన హక్కుపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా వెల్లువెత్తుతున్న ఆక్రందనలు. ఒకప్పుడు నిరుపేదలకు కొండంత అండగా నిలిచిన ఈ పథకాన్ని, నేడు పాలకులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం క్రమంగా సమాధి చేసేందుకు సిద్ధపడటం అత్యంత దారుణం. ప్రస్తుత పాలకవర్గం ఈ చట్టాన్ని నేరుగా రద్దు చేసే ధైర్యం లేక, 'నిర్లక్ష్యం ద్వారా ఊపిరి ఆడకుండా చేయడం' అనే కుటిల వ్యూహాన్ని అమల్లోకి తెచ్చింది. బడ్జెట్ కేటాయింపుల్లో భారీగా కోతలు విధించడం, కూలీల నోటి దగ్గరి ముద్దను లాగేసుకునేలా వేతనాల చెల్లింపులో నెలల తరబడి జాప్యం చేయడం ద్వారా ఈ పథకాన్ని పథకం ప్రకారం నిర్వీర్యం చేస్తున్నారు. రైతులకు ఇచ్చే నామ మాత్రపు నగదు సాయాన్ని ఉపాధి హామీకి ప్రత్యామ్నాయంగా చూపడం ప్రజలను నిలువునా వంచించడమే. భూమి ఉన్న రైతులకు ఇచ్చే ఆ అరకొర సాయం, రెక్కాడితే గానీ డొక్కాడని భూమి లేని నిరుపేద కూలీల కడుపు నింపదు. పని చేసే హక్కును హరించి, బిచ్చం వేసినట్లుగా నగదు పంపిణీ చేయడం పౌరుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే అవుతుంది.

రాష్ట్రాల మధ్య వేతనాల్లో ఉన్న భారీ వ్యత్యాసాలు పాలకుల అసమర్థతకు పరాకాష్ట. ఒక రాష్ట్రంలో ఇచ్చే వేతనం మరో రాష్ట్రంలో సగం కూడా లేకపోవడం, కూలీలను తమ సొంత గడ్డ నుండి తరిమేయడమే. ఈ దుస్థితి కారణంగానే ఛత్తీస్‌గఢ్. మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల నుండి నిరుపేదలు వలస కూలీలుగా మారి, వేల మైళ్ల దూరంలో ఉన్న ఇతర రాష్ట్రాలకు ప్రాణాలకు తెగించి వెళ్తున్నారు. అక్కడ లభించే కొద్దిపాటి అదనపు కూలీ కోసం తమ కుటుంబాలను వదిలి, అభద్రత మరియు పని ప్రదేశాల్లో హింస ఎదుర్కొంటూ బతుకులీడుస్తున్నారు. వలసల బాటలో జరుగుతున్న మరణాలు, పేదరికం చేస్తున్న వెక్కిరింతలు పాలకుల విధానపరమైన పాపమే. గ్రామీణ ఉపాధి కల్పనలో దశాబ్దాలుగా మనం సాధించిన ప్రగతి శూన్యమని ఈ వలసలే సాక్ష్యం చెబుతున్నాయి.

పాలనా సౌలభ్యం పేరిట ప్రవేశపెట్టిన నేరుగా నగదు జమ చేసే విధానం వెనుక లోతైన రాజకీయ కుట్ర దాగి ఉంది. ఇది ప్రజల బాగు కోసం కాకుండా, కేవలం ఓట్ల వేట కోసం రూపొందించిన ఆయుధం. స్థానిక సంస్థలైన గ్రామ సభల ద్వారా జరిగే అభివృద్ధిని అడ్డుకుంటూ, నేరుగా కేంద్రమే నిధులు ఇస్తోందని భ్రమ కలిగించడం ద్వారా అధికారాన్ని కేంద్రీకృతం చేస్తున్నారు. ఇది సమాఖ్య స్ఫూర్తిని చంపేయడమే కాకుండా, గ్రామాలను మళ్లీ ఢిల్లీ పాలకుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడేలా చేస్తోంది. ఓట్ల కోసం అప్పుడప్పుడు విసిరే నగదు ముక్కలు నిరుపేదలను శాశ్వత పేదరికంలోనే ఉంచుతాయి తప్ప, వారిని ఆర్థికంగా ఎన్నటికీ బలోపేతం చేయవు.అసలు చర్చ జరగాల్సింది గతాన్ని నిందించడం గురించి కాదు, వర్తమానంలో జరుగుతున్న అన్యాయం గురించి.

ఒకవైపు గత పాలకుల దోపిడీని, మరోవైపు వందల ఏళ్ల నాటి చరిత్రను తవ్వుతూ కాలక్షేపం చేస్తున్న పాలకులు, నేటి గ్రామీణ నిరుద్యోగ రక్కసిని అరికట్టడంలో ఘోరంగా విఫలమయ్యారు. ఉపాధి హామీలో పని కేవలం నామ మాత్రంగా మారిందని విమర్శించే పాలకులు, దాన్ని ఉత్పాదక శక్తిగా మార్చడంలో ఎందుకు విసిగిపోయారో సమాధానం చెప్పాలి. గ్రామాల్లో శాశ్వత ఆస్తుల నిర్మాణం జరగకపోవడం, ఉన్న వనరులు వృథా కావడం పరిపాలనా అసమర్థతే.

గ్రామీణ భారతం తన లక్ష్యాన్ని చేరుకోవడంలో విఫలమైందనే చేదు నిజాన్ని మనం అంగీకరించాలి. నిరుపేదల ఆకలిని రాజకీయం చేసే ధోరణి ఇకనైనా వీడాలి. ఉపాధి హామీ పథకాన్ని కేవలం ఒక గొయ్యి తవ్వే పనిగా కాకుండా, గ్రామీణ పునర్నిర్మాణానికి బలమైన పునాదిగా మార్చాలి.

పని చేసే హక్కు అనేది పౌరుడి ప్రాథమిక హక్కు.. దాన్ని అరకొర నగదు బదిలీలతో భర్తీ చేయడం అసాధ్యం. ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకోవడానికి సంక్షేమాన్ని ఒక సాకుగా వాడుకుంటోంది.

ఇప్పటికైనా పాలకులు తమ కుటిల రాజకీయ వ్యూహాలను పక్కన పెట్టి, గ్రామీణ పేదల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా చిత్తశుద్ధితో వ్యవహరించాలి. గ్రామాల అభివృద్ధికి కేటాయించాల్సిన నిధులను ప్రచారాలకు, తాయిలాలకు మళ్లించడం ఆపాలి. లేకపోతే, ఈ పాలకుల నిర్లక్ష్యానికి గ్రామీణ భారతం శాశ్వతంగా మూల్యం చెల్లించక తప్పదు. చరిత్ర పాలకుల వైఫల్యాలను ఎన్నటికీ క్షమించదు.

నిరుపేద కూలీల కడుపు మంట రేపుతున్న ఈ విధానాలు అంతిమంగా వ్యవస్థకే ముప్పుగా పరిణమిస్తాయి. గ్రామాలను స్మశానా లుగా మార్చి స్వర్ణ భారతాన్ని నిర్మిస్తా_మనడం పచ్చి అబద్ధం. ఇప్పటికైనా మేల్కొని, ఉపాధి హామీ పథకానికి జీవం పోసి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊపిరి పోయడం పాలకుల తక్షణ కర్తవ్యం.

**- వెంక గారి భూమయ్య**
9848559863

## దుఃఖం మనిషి అంతర్యాతన

ఎవరయినా ఒక మనిషి చనిపోతే
కళ్ళు చెమ్మగిల్లుతాయి

ఆ మనిషి తెలిసినవాడో
దగ్గరి వాడో అయితే
కళ్ళతో పాటు గుండెలూ
ద్రవిస్తాయి గోడు గోడు మంటాయి

పోయినవాడు
మనుషుల్లో తిరిగినవాడయితే
మనుషుల్ని అక్కున చేర్చుకున్న వాడయితే
మనసుల్ని కదిలించినవాడయితే
కళ్ళూ గుండెలే కాదు
దేహంలోని అణువణువూ
గుండెల్లోంచి ఎగిసే ప్రతి రక్తం చుక్కా
బోరు బోరున ఏడుస్తాయి

చీకట్లో ఒంటరిగా కూర్చుని
దుఃఖాన్నీ జ్ఞాపకాల్నీ
హృదయం మిక్సీలో వేసి
ఎప్పటికోగాని బయటపడలేడు

ఊపిరి కోల్పోయి అచేతనుడయిన
వాడి దేహానికి ఎవడు పాడె కడితే ఏంది
ఎవడు మోస్తే ఏముంది
గాల్లో పేలిన తుపాకులు
ఎవరిని సముదాయిస్తాయి
పాత ఫోటోలు.. కవితలు..
పాటలు.. ప్రకటనలు
బతికున్నవాడి ఉనికినే చాటుతాయి
పోయినోడు ఎట్లాగూ వెళ్ళిపోయాడు
మౌనంగానే
దుఃఖం మనిషి అంతర్యాతన
రోదన ఓ బహిరంగ ప్రదర్శన

**- వారాల ఆనంద్**

# బహుజనుల నిశ్శబ్ద విప్లవం



ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు కేంద్ర బిందువు గ్రామపంచాయతీ ఎన్నికలు. ఈ క్రమంలో తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు తమ కేటాయించిన రిజర్వేషన్ శాతం కంటే అధికంగా ఎన్నిక కావడం అందరిని ఆశ్చర్యపరిచింది. రిజర్వ్ కాని సీట్లలో కూడా గెలవడం గ్రామస్థాయి రాజకీయాల్లో స్వాభిమానానికి సూచిక. రాష్ట్ర రాజకీయ చరిత్ర లో సామాజిక మార్పుకు సంకేతంగా, బహు జన వాదానికి ప్రతీకగా చెప్పవచ్చు. భారతదేశ సగటు కన్నా తెలంగాణలో అత్యధిక శాతం బీసీ జనాభా ఉంది, వారి రాజకీయ ప్రాతినిధ్యం దశాబ్దాలుగా అంతంతమాత్రమే. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం బీసీల కోసం'డెడికేటెడ్ కమిషన్' నియమించారు. సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ సర్వే జరిపింది. బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ విద్య ఉద్యోగ, స్థానిక సంస్థల్లో ఇవ్వడానికి బిల్లు ఆమోదించి రాష్ట్రపతికి పంపారు. దీనికి ఆమోదం లభించకపోవడంతో తక్షణం స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్స్ అమలుచేయడానికి జీవో9 ను జారీచేసింది. దీన్ని ఆధిపత్య కులాలు హైకోర్టులో సవాలు చేయడంతో బ్రేక్ పడింది. బీసీల్లో ఉద్యమానికి దారితీసాయి. ఆ ఉద్యమ ప్రభావంతో ఎన్నడులేని లేని విధంగా గ్రామీణ ప్రాంతాల్లో బీసీ, దళిత వర్గాల మధ్య ఒక కొత్త రాజకీయ చైతన్యం పెరిగి, పల్లె పోరులో అగ్రకులాలకు అభిముఖంగా స్థానిక రాజకీయ పోరు జరిగింది. బహుజనుల సామాజిక చైతన్యం ఒక నిశబ్ద రాజకీయ విప్లవానికి పునాది వేసింది.

పంచాయతీ రిజర్వేషన్లు మొత్తం 50 శాతం వరకే పరిమితం చేయాలనే సుప్రీం కోర్టు ఆదేశాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా రిజర్వేషన్లను కొత్తగా కేటాయిస్తూ జీఓ 46 జారీ చేసింది. ఇందులో కూడా గతంలో కన్నా ప్రత్యేకించి సర్పంచ్ కోటాను 17 శాతానికి తగ్గించడంపై బీసీ సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. ఒక వైపు చట్టపరమైన 50 శాతం పరిమితి విధింపు, మరో వైపు గతంలో కన్నా బీసీల రిజర్వేషన్ శాతం తగ్గించినప్పటికీ...జనరల్ స్థానాల్లో బీసీ ఎస్సీ ఎస్టీలు పోటీచేసి తమ రిజర్వేషన్లకు అతీతంగా విజయకేతనం ఎగరవేశారు. గణాంకాల పరంగా పరిశీలించినట్లయితే రాష్ట్రంలో ఈ సర్పంచి ఎన్నికల్లో 86.4 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల వారే విజయం సాధించారు. 13.6 శాతం మంది మాత్రమే జనరల్ అభ్యర్థులు గెలిచారని రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. విజేతలైన 12,702 మందికిగానూ 36.9 శాతం మంది బీసీలు కాగా, ఎస్టీలు 29.3 శాతం, ఎస్సీలు 18.2 శాతం మంది కాగా 13.6 శాతం మంది జనరల్ కేటగిరీ నుంచి ఎన్నికయ్యారనీ ఎన్నికల సంఘం ప్రకటన విడుదల చేసింది. తమకు రిజర్వ్ అయిన వాటి కంటే అధికంగా 166 స్థానాల్లో మహిళలు గెలిచినట్లు, యువత అత్యధిక స్థానాల్లో గెలిచారనీ రాష్ట్రఎన్నికల సంఘం పేర్కొంది. ఈ ఎన్నికల్లో ముఖ్యంగా జనరల్ స్థానంలో బీసీలు 50 శాతంపైగా గెలవడం బీసీ వర్గాలల్లో స్పష్టమైన మార్పుకు నిదర్శనం. ఈ ఎన్నికల్లో వచ్చిన ప్రధాన మార్పులను పరిశీలిస్తే డబ్బు పెట్టీన అగ్రకుల నాయకులు ఓడిపోయారు. ఇన్నాళ్లు రాజకీయంగా దూరంగా ఉన్న బీసీ, ఎస్సీ కులాలు ఉమ్మడిగా తమ అభ్యర్థుల గెలుపు కోసం ప్రయత్నం చేశారు. జగిత్యాల జిల్లా, బుగ్గారం మండలం, సిరికొండ గ్రామంలో బీసీ కులానికి చెందిన స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన పంచిత ధర్మరాజు అత్యధిక డబ్బులు పంపిణీ చేసిన అగ్రకుల ఓ పార్టీ నాయకునిపై ఒక ఓటు తేడాతో గెలుపొంది చరిత్ర సృష్టించాడు. ఓ గ్రామ పంచాయతీలో వార్డు మెంబర్లు మరియు సర్పంచ్ మొత్తంగా ఎస్సీలకు గెలుపొంది రికార్డు సృష్టించారు. బీసీ ఎస్సీ ఎస్టీలలో ఇలాంటి అరుదైన గెలుపు తెలంగాణ రాజకీయ సామాజిక ఒక చిత్రాన్ని మార్చింది. వేలకోట్లు డబ్బులు ఖర్చు పెట్టిన అగ్రకుల పార్టీలకు అభిముఖంగా గెలుపొందడం తెలంగాణ చరిత్రలో ఇది మొదటి సారి. ఉమ్మడి పోరాటాలతో ముందుకెళ్లాలి. కుల గణన, బీసీ రిజర్వేషన్స్‌కు అంశాలు సామాజిక సమీకరణకు దారి తీసాయి. ఈ మార్పుకు ప్రధాన కారణం తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న నిక్సాన బహుజన ఉద్యమాలు కొనసాగడమే. ఈ వాస్తవాన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు అర్థం చేసుకొని భవిష్యత్తు రాజ్యాధి కార పోరాటాలకు కలిసి రావాల్సిన అవసరం ఉంది. అప్పుడే పీడిత వర్గాలకు విముక్తి లభిస్తుంది.

**- సంపతి రమేష్ మహారాజ్**
7989579428

# ఎస్ఐఆర్ అమలుపై విమర్శలెందుకు?



ఎస్ఐఆర్(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) అనేది భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటరు జాబితా సవరణ. అతిత్వరలో ఈ ప్రక్రియను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయబోతున్నారు. అయితే ఇప్పుడు ఎస్ఐఆర్ పై దేశ వ్యాప్తంగా తీవ్ర రాజకీయ దుమారం రేగుతోంది. అయినప్పటికీ రాజకీయ విమర్శలను పట్టించుకోకుండా కేంద్ర ఎన్నికల కమిషన్ సమగ్ర ఓటర్ సవరణ చేస్తూ ముందుకు సాగుతోంది. ఇప్పటికే పది రాష్ట్రాల్లో ఎస్ఐఆర్‌ను అమలు చేసింది. మన దేశం నుంచి అక్రమ వలసదారులను నిబంధనల ప్రకారమే తిరిగి పంపడం ఎలా అసమంజసం అవుతుంది? దీనిపై కాంగ్రెస్, వామపక్షాలు చేస్తున్న ఆరోపణలు దేనికి సంకేతం? దేశ భద్రత కంటే వారికి అక్రమ వలసదారుల ఓటు బ్యాంకే ముఖ్యమా? అనే ప్రశ్నలు ఎస్ఐఆర్ గురించి తెలిసిన ప్రతి సామాన్యుని నోట ప్రశ్నగా వినిపిస్తోంది. ఎస్ఐఆర్ అంటే ఏంటి? ప్రక్రియ ఎలా జరుగుతుంది? ఎస్ఐఆర్‌పై విపక్షాల ఆరోపణల్లో విశ్వసనీయత ఎంత?. ఎస్ఐఆర్ అనేది భారత ఎన్నికల కమిషన్ సర్వసాధారణంగా చేపట్టే ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ మాత్రమే. దేశ వ్యాప్తంగా 1951 నుంచి ఇప్పటి వరకు 8 సార్లు ఓటర్ సవరణ ప్రక్రియ నిర్వహించారు. 2004లో చివరి సవరణ జరిగింది. ఈ ప్రక్రియకు గతంలో ప్రత్యేకంగా ఎలాంటి పేరు లేకపోవడం వల్ల పెద్దగా వివాదాస్పదం కాలేదు. ఎస్ఐఆర్ పేరు పెట్టడం ద్వారా అనుమానాలు, అపోహలు నెలకొన్నాయని చెప్పవచ్చు. గతంలో చేపట్టిన ఓటర్ సవరణ తర్వాత డబుల్ ఓటర్ ఐడిలు, వలసలు, చనిపోయిన వ్యక్తుల పేర్లు తొలగించకపోవడంతో ఓటరు జాబితా సమస్యలు తలెత్తాయి. ఈ సమస్యలు రాజకీయంగా సైతం తీవ్ర ప్రభావాన్ని చూపించాయి. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ప్రస్తుతం ఈ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను భారత ఎన్నికల కమిషన్ చేపట్టింది. దేశవ్యాప్తంగా ఓటర్ల సవరణ మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా నిర్వహించడమే ఈ ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశం. ఇప్పటికే 9 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ అమలు అయింది. ఇప్పటికే అండమాన్ నికోబార్, చత్తీస్‌గఢ్, గోవా,గుజరాత్,కేరళ, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, వెస్ట్ బెంగాల్‌లో ఎస్ఐఆర్ అమలైంది.

ఎస్ఐఆర్ అమలు ప్రక్రియలో బూత్ లెవెల్ ఆఫీసర్స్ అమలులో కీలకంగా వ్యవహరిస్తారు. ఓటరు పేర్లు, అడ్రస్ మారిందా, కుటుంబ సభ్యుల వివరాలు సరిగ్గా ఉన్నాయా, లేదా అని పరిశీలిస్తారు. చివరిసారి నిర్వహించిన ఓటర్ సవరణ తర్వాత అత్యధికంగా నకిలీ ఓట్లు, చనిపోయిన వారి ఓట్లు పేరుకుపోయాయని ఎన్నికల కమిషన్ గుర్తించింది. అక్రమ వలసదారుల ఓటు బ్యాంకును తమ పార్టీకి అనుకూలంగా మార్చుకొని రాజకీయాలు చేస్తున్నట్టు సైతం ఆరోపణలు ఉన్నాయి. అందుకు తగ్గట్టుగానే కాంగ్రెస్ సహా ఇతర పార్టీలు అక్రమ వలసదారులపై రేటు విషయంలో భిన్నంగా స్పందించడం గమనించదగ్గ విషయం. ఈ ఏడాది ప్రారంభంలో బీహార్‌లో భారీగా ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రభావంతో బీహార్‌లో ఓటర్ల సంఖ్య 7.84 కోట్ల నుంచి 7.42 కోట్లకు తగ్గింది. ఇక పశ్చిమ బెంగాల్ నుంచి అక్రమ వలసదారులు లక్షల్లో తిరుగు ప్రయాణం కోసం సరిహద్దు వద్ద షెల్టర్లలో వేచి ఉండి మరి వెళ్ళిపోవడం వార్త కథనాల్లో చూసాం. ఎస్ఐఆర్‌లో ఏదైనా ఓటరు ఈ దేశ పౌరుడు కాదని నిర్ధారించాక ఆ పౌరులపై చట్టపరంగా చర్యలు ఉంటాయి. లక్షల్లో జరిమానా, జైలు శిక్ష తప్పదు. అలాంటి పరిస్థితిని ఎదుర్కోలేకనే అక్రమ వలసదారులు వారి స్వదేశానికి వెళ్లిపోయారని చెప్పవచ్చు. ఎస్ఐఆర్ ప్రక్రియ అమలులో ముఖ్యంగా నాలుగు దశలు ఉంటాయి. మొదటిది పర్ఫార్మెన్స్ పర్జ్- అంటే ఓటర్ల జాబితా వడపోసి డూప్లికేట్ ఎంట్రీలు, చనిపోయిన వ్యక్తులు, శాశ్వతంగా అడ్రస్ మార్చుకున్న ఓటర్లను గుర్తించి జాబితా నుంచి తొలగించడం. రెండవది స్పెషల్ సమ్మరీ రివిజ్ - అంటే ప్రత్యేక సమగ్ర సవరణ అని అర్థం. ఈ దశలో ఓటర్ల అడ్రస్, వయస్సు, డాక్యుమెంట్ల వివరాలు డోర్ టు డోర్ సర్వేల ద్వారా ధ్రువీకరిస్తారు. మూడోది షెడ్యూల్ అమలు - ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను విడుదల చేసి బూత్ లెవెల్ ఆఫీసర్ల ద్వారా అమలు చేయడం ఈ దశలో ముఖ్యమైన ప్రక్రియ. ఇక నాలుగోది రాజకీయ పార్టీలతో సమన్వయం- ఈ దశలో ఎస్ఐఆర్ అమలు ద్వారా ఓటర్ల జాద్వారా తప్పులుంటే రాజకీయ పార్టీలు సరిదిద్దడానికి సహకరించాలని భారత ఎన్నికల కమిషన్ సూచిస్తోంది. భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన ఎస్ఐఆర్ అమలు ద్వారా గణనీయమైన నకిలీ ఓటర్లను తొలగించడం, అలాగే ఈ దేశం కాని వారిపై చర్యలు చేపట్టడం జరుగుతోంది. ప్రతిపక్షాలు ఎస్ఐఆర్ అనేది అధికారిక ఓటు చోరీ అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఎస్ఐఆర్ చేపట్టే దశల్లో నాలుగో దశ అయిన రాజకీయ



పార్టీలతో సమన్వయంతో ఓటర్ల జాబితాలో తప్పులుంటే రాజకీయ పార్టీలు కలుగజేసుకుని సరిదిద్దడానికి అవకాశం ఉంది. అన్యాయంగా తొలగించబడ్డ ఓట్లను జాబితాలో తిరిగి చేర్చే అవకాశం రాజకీయ నాయకులకు ఉంటుంది కదా. ఎస్ఐఆర్ చేపట్టే పూర్తి హక్కు భారత ఎన్నికల కమిషన్‌కు సొంతం. ఈ ప్రక్రియను సుప్రీంకోర్టు సైతం కలుగజేసుకోలేని విధంగా ఉంటుంది. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు సైతం స్పష్టం చేసింది. ఎన్నికల కమిషన్ చేపట్టే ప్రక్రియలో తాము ఎలాంటి జోక్యం చేసుకోలేమని తెలిపింది. అలాగే ఆధార్ అనేది ఒక వ్యక్తి గుర్తింపు మాత్రమేనని సుప్రీంకోర్టు ప్రధానంగా ప్రస్తావించింది. దేశంలోకి చొరబడి రాజకీయాలను ప్రభావితం చేసే విధంగా అక్రమ వలసదారులకు వత్తాసు పలకకుండా వారి తొలగింపుకు ఎస్ఐఆర్ ద్వారా సహకరించాల్సిన అవసరం ప్రతి భారతీయ రాజకీయ నాయకులపై ఉందనే విషయం గుర్తించాలి.

**-శ్రీనివాస్ గుండోజు**
9985188429



# ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వే లక్ష్యం

- 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- ఇంటింటికీ వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేసిన మంత్రి దుర్గేష్
- కొత్త ఏడాది కానుకగా ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని, సంక్షోభంలోనూ సంక్షేమమే ధ్యేయం - ఇది ప్రజా ప్రభుత్వ విజయమని మంత్రి దుర్గేష్ వెల్లడి
- మంత్రి దుర్గేష్ ఆత్మీయ పలకరింపుతో హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు



నిడదవోలు డిసెంబర్ 31 మనం ప్రతినిధి: పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక పెన్షన్లు అందించి అండగా నిలుస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం అన్నవరప్పాడు, ఉండ్రాజవరం మండలం వడ్లూరు, నిడదవోలు రూరల్ మండలం రావిమెట్ల గ్రామాల్లో మంత్రి దుర్గేష్ 'ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల' పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను పేరుపేరునా పలకరిస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి స్వయంగా ఇంటికి వచ్చి పెన్షన్ అందించడంతో వృద్ధులు, దివ్యాంగులు భావోద్వేగానికి లోనై మంత్రి దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా దేశంలో పెన్షన్ల పంపిణీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారీ మొత్తంలో ఖర్చు చేస్తుందని, ప్రజల ప్రయోజనాల విషయంలో కూటమి ప్రభుత్వము చేపడుతున్న కార్యక్రమాలను, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ జనవరి 1వ తేదీ నూతన సంవత్సరం కావడంతో, లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా ఒకరోజు ముందుగానే (డిసెంబర్ 31న) రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ చేపట్టామని తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ మొత్తాన్ని పెంచి, ఎటువంటి అవినీతికి తావులేకుండా నేరుగా ఇంటివద్దకే అందిస్తున్నామన్నారు.గత ప్రభుత్వం పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు కాలయాపన చేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచిన మొత్తాన్ని అమలు చేస్తూ పారదర్శకతకు పెద్దపీట వేసిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 63 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు పెన్షన్లు అందించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రజల దీవెనలే కూటమి ప్రభుత్వానికి శ్రీరామరక్ష అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ గౌరవ ప్రదమైన జీవనం కల్పించడమే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల లక్ష్యమన్నారు.మంత్రి కందుల దుర్గేష్ ఆత్మీయ పలకరింపుతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అందించే పెన్షన్ తమకు ఎంతగానో తోడ్పాటును అందిస్తోందని లబ్ధిదారులు సంతోషించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, లబ్ధిదారులు, కూటమి నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మదర్ తెరిసా వృద్ధుల సేవా సంఘం వారికి ట్రస్ట్ ద్వారా చెక్కును అందజేస్తున్న చెన్నూ శెట్టి కృష్ణ



కలిదిండి డిసెంబర్ 31 మనం న్యూస్: ఏలూరు జిల్లా, కైకలూరు మండలం ,తామరకొల్లు గ్రామంలోని ,మదర్ తెరిసా వృద్ధుల సేవా సంఘం వారికి, ఏలూరు జిల్లా కలిదిండి మండలం ,కోరుకొల్లు గ్రామంలోని వరే జగన్నాథం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ప్రెసెంట్ , వర్రే వెంకట సత్యనారాయణ వారి ధర్మపత్ని సత్యనీరజ (ఖిఅ ) కోరుకొల్లు ఖిఆఐ వారి చెక్కు 1,21,014 /- రూపాయలు ది , వారికి ఈరోజు ఇవ్వడం అయినది. వేమవరప్పాడు, చిగురుకోట, తామరకొల్లు , గంగులవానిగుంట గ్రామాలలో ని, 35 మంది వృద్ధులకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండు పూటలా భోజనాలు , వృద్ధుల ఇంటికి పంపు నిమిత్తం ఈ ఆర్థిక సహాయం చేయటం అయినది ఇప్పుడు ఇచ్చిన చెక్కులు తో పాటు ,ఇప్పటికీ మొత్తం వృద్ధుల సేవా సంఘం వారికి ఇచ్చిన రూపాయలు 9,42,502.50 పైసలు ఈ మొత్తం రూపాయలు వృద్ధుల సంఘం యొక్క ఇల్లు నిర్మించి ఇవ్వటానికి మరియు వారికి ఉచిత భోజనాలు పంపిచుట నిమిత్తం ఇవ్వటమైనదిదీన స్థితి లో ఉన్న , ఈ వృద్ధులు అందరికి, వర్రె వెంకట సత్యనారాయణ ట్ర 1,21,014 కుటుంబం, అండగా ఉండడం , ఈ ప్రాంత ప్రజల అదృష్టం గా భావిస్తున్నారు, . చ్నశెట్టి కృష్ణ , ట్రస్ట్ కార్యదర్శి , చీకటి లక్ష్మణ రావు , తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



నరసాపురం, డిసెంబర్ 31 (మనం న్యూస్) : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు టి. రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎస్. అజయ్ కుమార్ ఎంఈవోలను కోరారు. నరసాపురం ఎంఈవోలు పి. పుష్పరాజ్యం, జాన్ ప్రభాకర్ లను యూటీఎఫ్ నరసాపురం మండల నూతన కార్యవర్గం బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎంఈవోలు పిపుష్పరాజ్యం, జాన్ ప్రభాకర్ కు ఉపాధ్యాయుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.శాంసన్, బి.ఎల్.జే గాంధీ, యు. రాజశ్రీ, కె. కళ్యాణి, ఎస్.సుబ్రహ్మణ్యం, ఆర్. సుధాకర్, ఎం. వెంకటేశ్వర్లు, ఐ.పల్లవి శ్రీను, ఇ. హర్ష శ్రీకాంత్, బి. రవిచంద్రిక పాల్గొన్నారు.

## ఉద్యోగులు చేసిన సేవలే గుర్తింపును ఇస్తాయి

- ఘనంగా ఎంపీడీఓ వెంకటా చలం పదవి విరమణ కార్యక్రమం




కాట్రేనికోన డిసెంబర్ 31 మనం ప్రతినిధి: ఉద్యోగులు విధి నిర్వహణ లో అంకిత భావం తో చేసిన సేవలే గుర్తింపు ను తీసుకు వస్తాయని రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కాట్రేనికోన ఎంపీడీవో గా పని చేస్తూ స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన ఎస్ వెంకటా చలం సన్మాన కార్యక్రమం బుధవారం ఎంపీపీ కోలాటి సత్యవతి అధ్యక్షతన నిర్వహించారు.కార్యక్రమం లో జడ్పీటీసీ నేల కిషోర్ మాట్లాడుతూ అందరిని కలుపుకు పోయే వ్యక్తి చలం అని, విధి నిర్వహణ లో ఎవరిని ఇబ్బంది పెట్టకుండా పని చేసారని కొనియాడారు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ అందరి మన్ననలు పొందారని నీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఆకాశం శ్రీనివాస్ పేర్కొన్నారు. తహసీల్దార్ రవి కిరణ్ మాట్లాడుతూ చాలా తక్కువ సమయం అయన తో పని చేసినా ఆయన నుండి చాలా విషయాలు నేర్చుకున్నానని, యువత కు అయన ఆదర్శంగా నిలిచారన్నారు.. కార్యక్రమం లో మాట్లాడిన అందరూ చలం సేవలను కొనియాడారు. నలభై సంవత్సరాల పది నెలలు సుదీర్ఘ కాలం, ఎంపీడీఓ గా కాట్రేనికోన లో పని చేసి రిటైర్మెంట్ తీసుకోవడం చాలా సంతోషం గా ఉందని చలం అన్నారు.కార్యక్రమం లో ఎంపీడీఓ ఎస్ వెంకటా చలం, భార్య నాగ వెంకట కామేశ్వరి దంపతులను దు స్సాలువా లు, పూలమాలలతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవి కిరణ్,అంబాజీపేట ఎంపీడీఓ బి మమత, ఆడిట్ అధికారి కామేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీఓ ఎన్ శంకర నారాయణ, మండల పరిషత్ ఏ ఓ సంఘ మిత్ర, వైస్ ఎంపీపీ ఎస్ నాగేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు చెల్లి సురేష్, జడ్పిటిసి నేల కిషోర్ కుమార్, సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, కోలాటి సత్యం, ఎం వీర బాబ్జి, నడింపల్లి సుబ్బరాజు, , పెసంగి రంగారావు వర్మ, త్స వటపల్లి శ్రీనివాస్, గంగుమళ్ల రవి, నల్లా నరసింహమూర్తి, సుంకర బుజ్జి, గోకరకొండ సత్యనారాయణ మూర్తి,దొమ్మేటి పల్లవి, డి సీతారామకృష్ణంరాజు, నాతి అలివేణి,చలగల వెంకట లక్ష్మి, గత్తుల నాగ వెంకట సత్యనారాయణ, వంకా ఏడుకొండలు, చొల్లంగి వెంకటేశ్వర రావు, కాలాడి వీరబాబు,సంగాని మునింద్ర వర్మ, అధికారులు ఆర్ డబ్లు ఎస్ జే ఈ సుబ్రహ్మణ్యం, చంద్ర మోహన్, శ్రీనివాస్ రాజు, ఎం నరహరి, డి ఈ పి వి శ్రీనివాస్, ఎం ఈ ఓ వెంకట రమణ, కార్యదర్శులు జే వి వి సత్యనారాయణ, పి వి రామారావు, జగడం కిరణ్, ఎం టి వి వర్మ ఏ సురేష్, ఆర్ దుర్గమ్మ, నాగేంద్ర, సి డి పి ఓ విమల,సూపర్వైజర్లు తులసి, ఎల్ వి రమణి, వైద్యులు లిఖిత, నీలిమ, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, విఆర్ఓ లు బంధుమిత్రులు, పాల్గొన్నారు.

## పాలకవర్గం ఆలయ అభివృద్ధికి కృషిచేయాలి



- తోట సీతారామలక్ష్మి

భీమవరం, డిసెంబర్ 31 (మనం న్యూస్) : రాష్ట్రంలోనే ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానమని ఎటువంటి ఆలయానికి పాలక వర్గ సభ్యులుగా నియమితులు కావడం ఎంతో పుణ్య ఫలమని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి అన్నారు. శ్రీ మావుళ్ళమ్మ దేవస్థానంకు నూతన పాలకవర్గ సభ్యులుగా నియమితులైన చైర్మన్ బొండాడ నాగ భూషణం, సభ్యులు రామాయణం శ్రీనివాసరావు, వి మీనాక్షి, అత్తికేల ఆంజనేయప్రసాద్, జి శిరీష, కారంపూడి ఆదిలక్ష్మి, అరసవల్లి సుబ్రహ్మణ్యం, మిర్తిపాటి గున్నేశ్వర రావు, ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, ఎం నిర్మల, జి రమణ, వై సత్యవతి, పాపోలు ఏడుకొండలు బుధవారం తోట సీతారామలక్ష్మిని ఆమె కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి అభినందన లు తెలిపిన సీతారామలక్ష్మి నూతన పాలకవర్గ సభ్యులు అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని భక్తులకు అవసరమైన ఏర్పాట్లను అందించి వారి మన్ననలు పొంది ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అద్వానంగా ప్రధాన రహదారులు



- రహదారులను అభివృద్ధి చేస్తున్న జనసేన బిజెపి టిడిపి ప్రభుత్వం

ఆచంట డిసెంబర్ 31 మనం న్యూస్: ఆచంట నియోజకవర్గం పరిధిలో గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో హయాంలో రోడ్లు అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం వహించటం వల్లేప్రతి గ్రామంలో ప్రధాన రహదారులు గుంతలమయంతో వాహనదారులు నానా అవస్థలు పడి ప్రమాదాలు గురై ఆసుపత్రుల పాలు అయ్యారు ఈ ప్రమాద సంఘటనలకు గురికాకుండా ప్రత్యామ్నాయంగా ప్రధాన రహదారులతో సైతం గ్రామీణ రహదారులు సంబంధిత అధికారుల సమక్షంలో రహదారుల ను అభివృద్ధి చేస్తున్నారు టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం చేపట్టిన రోడ్ల అభివృద్ధి నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్లకు ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## నిరుపేదలకు అండగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం



- ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

నరసాపురం, డిసెంబర్ 31 (మనం న్యూస్) : నిరుపేద కుటుంబాల వారికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని నిరుపేదలు, అనారోగ్య పీడితులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతోనే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సామాజిక పెన్షన్లను భారీగా పెంచడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పేర్కొన్నారు. నరసాపురం పట్టణంలోని పలు వార్డులలో నూతనంగా మంజూరైన వితంతు, డయాలసిస్ పేషంట్ల పింఛన్లను బుధవారం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ లబ్ధిదారుల నివాసాలకు వెళ్లి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పింఛను దారులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక శ్రీహరిపేటలోని కొప్పాడి సుజాత, ధనలక్ష్మి, కోటవర్ధపాలెంలోని మల్లాడి సుబ్బలక్ష్మి టేలర్ పేటకు చెందిన అధికారి భాగ్యలక్ష్మి, నిల్లా అనంత లక్ష్మి, గాంధీనగర్ లోని కొరమటి ప్రిసిల్లా, మృత్యుంజయ నగర్ లోని గోరుబిండి పార్వతి, గండేటి చంద్రకళ, పీచుపాలెంలోని పాలకోడేటి గంగమ్మ, అరుంధతి పేట లోని నల్గొండ డైసీ, దయామని రత్నం, చినమామిడిపల్లి లోని చింతపల్లి ధనలక్ష్మిలకు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ స్వయంగా పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, మునిసిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, నాయకులు కొల్లు పెద్దిరాజు, కోటిపల్లి వెంకటేశ్వరరావు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, పోలిశెట్టి శ్రీనివాస్ ,అంబటి అరుణ, భారతి సురేష్, శశిదేవి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న పొత్తూరి



నరసాపురం, డిసెంబర్ 31 (మనం న్యూస్) : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేత్వంలోని18 నెలల ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనపట్ల ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఆదేశాల మేరకు సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన నరసాపురం పట్టణంలోని 26,19 వ వార్డులలో ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్ లక్ష్మి, దొంగ పద్మారావు, పరువు బుజ్జిబాబు, మావూరి ఆనంద్ కుమార్, జక్కం దుర్గా నాగేశ్వరరావు, కొల్లాటి శ్రీను, అల్లంక నాగేశ్వరరావు, జక్కంశెట్టి మురళీ, మల్లుల సీతయ్య, గుత్తుల వెంకటేశ్వరరావు, దొమ్మేటి ఏసు, పళ్ళంటి ధనరాజు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## అగ్నిప్రమాదానికి గురైన విద్యార్థి ఇల్లు



- చలించి ఆర్థిక సాయం, సైకిల్ అందజేసిన ఉపాధ్యాయులు

కాట్రేనికోన డిసెంబర్ 31 మనం ప్రతినిధి: కాట్రేనికోన మండలం కాట్రేనికోన పంచాయతీ మొండిపోర గ్రామానికి చెందిన జగడం నానిబాబు తాటాకిళ్ళు ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయి నిరాశ్రయులయ్యారు. కాట్రేనికోన హైస్కూల్ ఉపాధ్యాయులు ఈ విషయమై చలించిపోయారు. ఆ కుటుంబానికి కాట్రేనికోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు 22,300రూపాయలు ఆర్థిక సాయంబుధవారం అందజేశారు.అలాగే ఆ స్కూల్ లో చదువుతున్న నాని బాబు కుమార్తె కు కొత్త సైకిల్ ను కొని ఇచ్చారు. ఈ కార్యక్రమంలోప్రధాన ఉపాధ్యాయు రాలు రేకపల్లి అంబ, ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయుడు లక్ష్మీనారాయణ,ఎం. పేరి శెట్టి, కె. పల్లారావు, ఎన్. శ్రీను బాబు, ఎం. శ్రీరామ మూర్తి, కె. లక్ష్మణరావు, ఎం. ఎస్. ఎన్. రాజు, పి. జగన్నాధరావు, చింత రాంబాబు, ఈ. పెద్ది రాజు, జె. శ్రీనివాసరావు, సాయిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల గడపల్లోకి వెళ్లిన పాలన

- ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన సర్పంచ్ శ్యామల సోనీ
- పెన్షన్ చేతిలో పెట్టి కాదు పేదల జీవితాల్లో భరోసా నింపిన సర్పంచ్
- ఒక రోజు ముందే ఎన్టీఆర్ భరోసా పంపిణీ చేసిన సర్పంచికి గ్రామమంతా ప్రశంసలు
- మాటలు కాదు చేతల్లోనే సేవ అంటున్న ప్రజలు



పెనుగొండ డిసెంబర్ 31 మనం న్యూస్: పేదల పక్షాన నిలబడితే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని మరోసారి నిరూపించారు పెనుగొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ నక్క శ్యామల సోనీ వేదవ్యాసశాస్త్రి.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు అందించి, గ్రామ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు వంటి బలహీన వర్గాలకు పెన్షన్ కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, సచివాలయం సిబ్బందితో కలిసి సర్పంచ్ శ్యామల సోనీ స్వయంగా వారి ఇళ్లకే వెళ్లి పెన్షన్లు అందజేశారు.నడవలేని మంచానికే పరిమితమైన పరిస్థితిలో ఉన్న వృద్ధుల దగ్గరకు తానే వెళ్లి పెన్షన్ అందిస్తూ ఆప్యాయంగా మాట్లాడిన తీరు చూసి పలువురు లబ్ధిదారులు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామల సోనీ మాట్లాడుతూ,పెనుగొండ గ్రామ ప్రజలకు కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు,అధికారులకు అనాధికారులకు, స్థానిక శాసనసభ్యులు పితాని సత్యనారాయణకు వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు.పేదల జీవితాల్లో భరోసా నింపేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సంక్షేమాన్ని ఉద్యమంగా తీసుకెళ్లుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నాయకత్వం రాష్ట్రానికి కొత్త దిశ చూపుతోందని అన్నారు.అలాగే ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణ నియోజకవర్గ అభివృద్ధితో పాటు పేదల సంక్షేమానికి ఎప్పుడూ ముందుండి నడిపిస్తున్నారని ప్రశంసల వర్షం కురిపించారు. పెన్షన్ల పంపిణీ సందర్భంగా సర్పంచ్ స్వయంగా తమ ఇంటి వద్ద నుంచే లబ్ధిదారులకు పెన్షన్లు అందించడం గ్రామంలో ప్రత్యేక చర్చనీయాంశమైంది.ఇలాంటి సర్పంచ్ మా గ్రామానికి దక్కడం మా అదృష్టం,ఆమె మాటల్లో కాదు, చేతల్లో సేవ కనిపిస్తుంది అంటూ గ్రామ ప్రజలు శ్యామల సోనీని హృదయపూర్వకంగా అభినందించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందే వరకూ విశ్రాంతి లేకుండా పనిచేస్తానని, ప్రజలే తన బలం, ప్రజలే తన ప్రేరణ అని సర్పంచ్ శ్యామల సోనీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## స్వర్ణాంధ్రలో కెరీర్ గైడెన్స్‌పై ఇంట్రాక్షన్ సెషన్




నరసాపురం, డిసెంబర్ 31 (మనం న్యూస్) : నరసాపురం మండలం సీతారామపురం గ్రామంలోని స్వర్ణాంధ్ర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్)కళాశాలలోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థుల కెరీర్ గైడెన్స్ పై ఇంట్రాక్షన్ సెషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏఐ టూల్స్, స్టార్టప్స్ పై ఇంజనీర్ బ్రాడ్ కామ్ ప్రిన్సిపాల్ తేజ దామోదరం బవిరిశెట్టి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.వి. సత్యనారాయణ (కేవిఎస్), ట్రెజరర్ కె. వేంకటేశ్వరస్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. గోపిచంద్, ఏఐ అండ్ ఎమ్ఎల్ విభాగాధిపతి డాక్టర్ బొమ్మ రామకృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ కార్యకర్త ప్రశంసా అవార్డును అందుకున్న పళ్ళెం ఏడుకొండలు



మండవల్లి డిసెంబర్ 31 మనం న్యూస్ : కైకలూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పార్టీ కి సేవలందించిన వారిని గుర్తించి మండవల్లి మండలం నుండి కానుకొల్లు గ్రామానికి చెందిన పళ్ళెం ఏడుకొండలు ను గుర్తించి ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ ఉత్తమ కార్యకర్త ప్రశంసా అవార్డు ను ప్రకటించింది ఆ అవార్డును కానుకొల్లు ఖీఖ విగ్రహం వద్ద కైకలూరు నియోజకవర్గం కన్వీనర్ వీరమల్లు నరసింహారావు మరియు మండవల్లి మండలం పార్టీ అధ్యక్షుడు నారగాని వీర వెంకట నాగేశ్వరరావు(కొండ) చేతులు మీద గా ఉత్తమ కార్యకర్త ప్రశంసా అవార్డు ను పళ్ళెం ఏడుకొండలు అందుకున్నారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు గా పదవి రావటం ఈ రోజు ఉత్తమ కార్యకర్త గా గుర్తించటం నాకు చాలా సంతోషం గా ఉంది మరింత పార్టీ కోసం కష్టపడి 2029 జరిగే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని నన్ను గుర్తించి మరింత బాధ్యత ను అప్పగించిన శ్రీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రివర్యులు నారా లోకేష్ నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ చేసారు.

# నూతన సంవత్సర వేడుకలకు దూరం

## మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు, డిసెంబర్ 31(మనం ప్రతినిధి): 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జనవరి 1వ తేదీన తాను అందుబాటులో ఉండబోనని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఒక ప్రకటన లో తెలిపారు.జనవరి 1న పాలకొల్లు కార్యాలయంలోనూ, అమరావతిలోని ఇరిగేషన్ కార్యాలయంలోనూ తాను ప్రజలతో ప్రత్యక్షంగా కలుసుకోనని ఆయన స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలియజేయడానికి ప్రజలు, వివిధ శాఖల అధికారులు, పార్టీ శ్రేణులు ఎవరూ రావద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేకులు, బొకేలు, స్వీట్లు వంటి వాటిపై ఖర్చు చేసే సొమ్మును సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలకు వినియోగించాలని ఆయన సూచించారు.అదేవిధంగా పాలకొల్లు నియోజక వర్గంలోని గ్రామాలు, వార్డుల్లో కొనసాగుతున్న ప్రజా అభివృద్ధి పనులకు ఆర్థికంగా సహకరించి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మంత్రి రామానాయుడు కోరారు. వ్యక్తిగత వేడుకలకంటే సమాజానికి మేలు చేసే కార్యక్రమాల్లో పాల్గొనడమే నూతన సంవత్సరానికి నిజమైన అర్థాన్ని ఇస్తుందని మంత్రి నిమ్మల పేర్కొన్నారు.

# రీ సర్వేతోనే భూ సమస్యలకు పరిష్కారం..

## తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్




కౌతాళం, డిసెంబర్ 31 మనం న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామంలో బుధవారం రోజున ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రీ సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ పాల్గొన్నారు. ముందుగా రీ సర్వే కార్యక్రమానికి విచ్చేసిన రెవెన్యూ అధికారులకు శాలువా కప్పి, పూలమాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని రైతులకు సూచించారు. ముఖ్యంగా రైతులకు భూమి సమస్యలు ఉంటే ఈ సర్వే తో పరిష్కారం అవుతుందని తెలిపారు. ఇందుకోసం రైతులందరూ ఈ రీ సర్వే కు అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఈశప్ప గౌడ్, మరియు మండల సర్వేర్ బసవరాజు,ఆర్.ఐ, వీఆర్వో మహదేవప్ప, రైతులు పాల్గొన్నారు.

# ఉరుకుందలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



కౌతాళం,డిసెంబర్ 31 మనం న్యూస్: స్వర్ణాంధ్ర సృష్టి కర్త నారాచంద్రబాబు నాయుడు మరియు మంత్రాలయం నియోజకవర్గం ఆపద్భాంధవుడు పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాలమేరకు జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి ఎచ్. కొట్రేశ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ కురుగోడు , సర్పంచ్ రాధ,రవి సహకారంతో బుధువారం రోజున ఉరుకుంద గ్రామ పంచాయతీ పరిధిలోని ఉరుకుంద, ఓబుళాపురం, తిమ్మాపురం గ్రామాలలో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఒకటో తేదీకి ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడంతో అందరూ సంతోషం వ్యక్తం చేస్తూ చంద్రబాబు నాయుడుకి మరియు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి గట్టూరు నరసింహులు, జయప్ప, రామకృష్ణ,అయ్యప్ప స్వామీ, సునీల్ ,రాజు, తిమ్మాపురం చిన్న ఉసేని, రాజు,నాగరాజు,(డిల్లీ,) వీరేశ్, నాయుడు, ఓబుళాపురం ఈరప్ప శ్రీనివాసులు, మరియు పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం

## ' ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేస్తున్న... మాజీ జడ్పిటిసి కే.వరలక్ష్మి



తుగ్గలి డిసెంబర్ 31(మనం న్యూస్): ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అభివృద్ధి-సంక్షేమమే అజెండాగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మాజీ జెడ్పిటిసి కే వరలక్ష్మి అన్నారు. బుధువారం తుగ్గలిలో ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణి కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి కే వరలక్ష్మి,మాజీ సర్పంచ్ రామాంజినేయులు,సర్పంచ్ రవి ప్రసాద్ పాల్గొన్నారు.లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పెన్షన్ నగదును మాజీ జెడ్పిటిసి కే. వరలక్ష్మి అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకొన్నారు. పెన్షన్ అందడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. మాజీ జెడ్పిటిసి కే. వరలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు.దేశ చరిత్రలో ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనాని,దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ఏపీ అభివృద్ధి లో దూసుకుపోతుందన్నారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, మహిళలు, దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్ లతో సూపర్ సిక్స్ పథకాలు కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేసిందని మాజీ జడ్పిటిసి వరలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు హయ్యద్ భాషా, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## గ్రామీణ,మండల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

నందవరం డిసెంబర్ 31 మనం న్యూస్ : నందవరం మండల పరిధిలోని స్థానిక మాచపురం గ్రామంలో ఎస్ విజయ రాజు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మిగనూరు ప్రజలకు మండల ప్రజలకు మరియు గ్రామీణ ప్రజలకు నాయకులకు అధికారులకు శ్రేయోభిలాషులకు పాత్రికేయ మిత్రులకు మీడియా మిత్రులకు పాత సంవత్సరం వీడి కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తూ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందించిన పంచాయతీ కార్యదర్శులు

- అందుబాటులో లేని సర్పంచులు



ఆచంట డిసెంబర్ 31 మనం న్యూస్ : ఆ చంట మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నందమూరి తారక రామారావు ఆ గ్రామ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది అర్హులైన వృద్ధులు వికలాంగులు పలువురి ఒంటరి మహిళలకు బుధవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా పెన్షన్ దార్లు మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో పెన్షన్ నగదు పంపిణీ చేసిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు అంతేకాక టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అర్హులైన పెన్షన్ దారులకు నూతనంగా పెన్షన్ మంజూరు చేయాలని పలువురు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.



# వాకర్స్ క్లబ్ పాలకొల్లు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

పాలకొల్లు, డిసెంబర్ 31,మనం ప్రతినిధి: వాకర్స్ క్లబ్ పాలకొల్లు ఆధ్వర్యంలో పాలకొల్లు కొత్త కుళాయి చెరువు వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు మాట్లాడుతూ కొత్త ఆలోచనలతో పురోగమించడానికి ఈ నూతన సంవత్సరాన్ని ఒక అవకాశంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న రేడియాలజిస్ట్ డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ పరుగు మరియు నడక వ్యాయామాల వల్ల శరీరంలో ఎండార్ఫిన్ వంటి హ్యాపీ హార్మోన్లు విడుదలై ఆరోగ్యంగా జీవించగలుగుతారని అన్నారు. కార్యక్రమంలో న్యూ ఇయర్ కేక్ కట్ చేసి అందరకూ పంచారు. మారథాన్ పరుగులో రాణిస్తున్న ముగ్గురిని క్లబ్ తరపున సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, పూర్వ గవర్నర్లు ఆకి రామకృష్ణ, జి.విసుబ్బారావు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు,ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, సలాది రామచంద్రరావు, ధనాని శ్రీరామమూర్తి, జవ్వాజి కల్యాణ్, నంబూరి గంగా పవన్ మరియు పెద్ద ఎత్తున వాకర్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అందరికీ మిఠాయిలు మరియు అల్పాహారం పంపిణీ చేశారు.

# ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- ' శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం ఈవో రెబ్బ వీరయ్య.
- ' శ్రీ రంగనాథ స్వామి ఆలయ చైర్మన్ పారా రవికుమార్



మద్దికేర డిసెంబర్ 31(మనం న్యూస్ ): పత్తికొండ నియోజకవర్గ ప్రజలకు పెరవిలి శ్రీ రంగనాథ స్వామి ఆలయం ఈవో రెబ్బ వీరయ్య,శ్రీ రంగనాథ స్వామి ఆలయ చైర్మన్ పారా రవికుమార్ లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 ప్రజల ఆనందోత్సవాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటింటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆరోగ్యం, సంపద సమృద్ధిగా కలిగి ఉండాలని వారు ఆకాంక్షించారు.



# ఆయా కుటుంబానికి కమీషనర్ సహాయం

పాలకొల్లు, డిసెంబర్ 31,మనం ప్రతినిధి పాలకొల్లు పట్టణ పరిధిలో గల ఎస్ కె పి మున్సిపల్ ప్రైవేటీ స్కూల్ లో గత 20 సంవత్సరాలుగా ఆయాగా పనిచేస్తున్న కొల్లు రమణి గుండెపోటుతో మరణించింది. ఈమే నిరుపేద కుటుంబం అన్న విషయం తెలుసుకున్న పాలకొల్లు మున్సిపల్ కమిషనర్ పార్థసారథి ఆమె మట్టి ఖర్చులు నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ 6 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆమె మృతికి సంతాపం తెలిపియన్నారు. స్కూల్ హెచ్ ఎం కేఎస్ సత్యవతి. ఏ. మాలతి ఆయాల యూనియన్ ప్రెసిడెంట్ అంజలి, మంగతాయారు,ఎస్ టి యూ అధ్యక్షులు భవానీ ప్రసాద్ రాయపూడి సంతాపం తెలిపారు

# అనారోగ్యంతో ఇనగండ్ల వీఆర్ఏ మృతి



సి బెళగల్ డిసెంబర్ 31 మనం న్యూస్: మండలంలోని ఇనగండ్ల గ్రామంలో వీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న మండల భాస్కర్ నాయుడు అనారోగ్యంతో కర్నూల్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో చేరగా కోలుకోలేక బుధవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు మృతి చెందారు. మృతుడికి భార్య శారదమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు. సి బెళగల్ మండల తహసిల్దార్ ఆదేశాల మేరకు, డిప్యూటీ తహసిల్దార్ పురుషోత్తముడు, ఆర్ ఐ తరుణ్, వీఆర్వో లక్ష్మన్న తదితర రెవెన్యూ సిబ్బంది, మృతిడి గృహానికి వచ్చి మృతదేహానికి పూలమాల వేసి, మృతుడి భార్య శారదమ్మకు 25 వేల రూపాయల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రామచంద్ర నాయుడు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ క్యాపిటలైజేషన్ట 469 లక్షల కోట్లకు చేరుకోగా, ఫండ్ మొబిలైజేషన్ట 19.17 లక్షల కోట్లను దాటింది

విజయవాడ 31 డిసెంబర్ 2025: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఇ) 2025 క్యాలెండర్ సంవత్సరానికి సంబంధించిన తన వార్షిక ముఖ్యాంశాలను విడుదల చేసింది (డిసెంబర్ 19, 2025 వరకు నవీకరించబడిన డేటాతో). ప్రపంచ స్థూల-ఆర్థిక అస్థిరత కొనసాగుతున్నప్పటికీ, ఈ నివేదిక ఈక్విటీ మార్కెట్లు, మూలధన సమీకరణ, పెట్టుబడిదారుల పాల్గొనడం మరియు అంతర్జాతీయ కార్యకలాపాల్లో ఎన్ఎస్ఇ సాధించిన స్థిరమైన వృద్ధిని ప్రదర్శిస్తుంది. మార్కెట్ పనితీరు మరియు క్యాపిటలైజేషన్ నిఫ్టీ 50 ఇండెక్స్ డిసెంబర్ 31, 2024 న ఉన్న 23,645 స్థాయి నుండి 25,966 కు చేరుకుని, ఇ2025 లో 9.8% వృద్ధిని నమోదు చేసింది. అదే సమయంలో, ఎన్ఎస్ఇలో లిస్టైన కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ట 439 లక్షల కోట్ల నుంచ్ఱ 469 లక్షల కోట్లకు పెరిగి, 6.8% వృద్ధిని ప్రతిబింబించింది. మార్కెట్ క్యాప్-టు-జిడిపి నిష్పత్తి 136% వద్ద స్థిరంగా కొనసాగుతూ, ఢా-ఢ స్థిరమైన ఆర్థిక ప్రాతిపదికను సూచించింది. నిధుల సమీకరణ మరియు ప్రాథమిక మార్కెట్లు ఈక్విటీ, డెట్ మరియు బిజినెస్ ట్రస్ట్ల ద్వారా మొత్తం ఫండ్ సమీకరణ్ఱ19.17 లక్షల కోట్లకు చేరుకుని, 2024లోన్ఱ17.89 లక్షల కోట్లతో పోలిస్తే 7% వృద్ధి నమోదు చేసింది. మొత్తం ఈక్విటీ సమీకరణ ఱ4.12 లక్షల కోట్లుగా ఉంది. రుణ సమీకరణ్ఱ14.72 లక్షల కోట్లకు పెరిగి, 10% వృద్ధిని ప్రతిబింబించింది. ప్రాథమిక మార్కెట్లు బలంగా కొనసాగగా, 101 మెయిన్బోర్డ్ ఐపీఓలు కలిసి 1.71 లక్షల కోట్లను సమీకరించాయి. 112 ఎస్ఎంఈ ఐపీఓలు మొత్తం ఱ5,589 కోట్లను సమీకరించాయి. ద్వితీయ మార్కెట్లు గ్లోబల్ స్టాండింగ్ ఎన్ఎస్ఈ ఈక్విటీ డెరివేటివ్స్ ట్రేడింగ్లో ప్రపంచవ్యాప్తంగా నెం.1 స్థానాన్ని నిలబెట్టుకుంది, గ్లోబల్ కాంట్రాక్టులలో 53.2% వాటాతో ఆధిపత్యం చెలాయించింది. ఎన్ఎస్ఈ 16.2 శాతం గ్లోబల్ వాటాతో కొత్త లిస్టింగ్లలో ప్రపంచవ్యాప్తంగా 2వ స్థానంలో నిలిచింది. ఖీఇ మరియు ఖఊఖ విభాగాలలో కార్పొరేట్ బాండ్ ట్రేడింగ్ గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది, ఖఊఖ టర్నోవర్ సంవత్సరానికి 52.6% పెరిగింది.

### పెట్టుబడిదారుల భాగస్వామ్యం గృహ సంపద సృష్టి

25వ ఆర్థిక సంవత్సరంలో 1.5 కోట్ల కొత్త పెట్టుబడిదారులు చేరడంతో, మొత్తం ప్రత్యేక రిజిస్టర్డ్ పెట్టుబడిదారుల సంఖ్య 12.4 కోట్లకు పెరిగింది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ మరియు తమిళనాడు నుంచి బలమైన భాగస్వామ్యంతో, పెట్టుబడిదారుల సంఖ్య సంవత్సరానికి 13.9% వృద్ధిని నమోదు చేసింది. ఏప్రిల్ 2020 నుంచి భారతీయ ఈక్విటీలలో గృహ సంపద పెరుగుదల్ఱ53 లక్షల కోట్లకు చేరింది, ఇది దీర్ఘకాలిక సంపద సృష్టిలో మూలధన మార్కెట్ల పెరుగుతున్న పాత్రను స్పష్టంగా చూపిస్తుంది.

### ఎన్ఎస్ఈ ఇంటర్నేషనల్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ ఐగీ)

ఎన్ఎస్ఈ ఐగీ 2025 ఆర్థిక సంవత్సరంలో 1 ట్రిలియన్ కాల్పనిక టర్నోవర్ మార్కును దాటి, మొత్తం 1,106 బిలియన్కు చేరుకుంది. ఎఐఊఖీ నిఫ్టీ కాంట్రాక్టులు ఇ2025లో 22.52 మిలియన్ కాంట్రాక్టుల సంచిత పరిమాణాన్ని నమోదు చేశాయి, వీటి టర్నోవర్ సుమారు్ఱఖ1 ట్రిలియన్గా ఉంది. ప్రారంభం నుంచి ఇప్పటివరకు, ఎఐఊఖీ నిఫ్టీ మొత్తం 2.53 ట్రిలియన్ సంచిత టర్నోవర్ను సాధించింది.

### సారాంశం

భారత మూలధన మార్కెట్లలో పెరుగుతున్న లోతు, సుస్థిరత్వం మరియు ప్రపంచ ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తూ, ఇ2025 ఎన్ఎస్ఈకు మరో కీలక మైలురాయిగా నిలిచింది. పెట్టుబడిదారుల భాగస్వామ్యం విస్తరించడం, బలమైన నిధుల సమీకరణ కార్యకలాపాలు మరియు అంతర్జాతీయ మార్కెట్లలో పెరుగుతున్న ఉనికి-ఇవి అన్నీ కలిసి భారతదేశ ఆర్థిక పర్యావరణ వ్యవస్థలో ఎన్ఎస్ఈ ఒక ప్రధాన స్తంభంగా తన పాత్రను మరింత బలపరిచాయి.

# సింహాచలం దేవస్థానం పులిహోర ప్రసాదంపై దుష్ప్రచారం

## వాస్తవాలను వెల్లడించిన ఆలయ యంత్రాంగం - విచారణకు పోలీసులకు ఫిర్యాదు

సింహాచలం:31 డిసెంబర్ 2025 ఎంహగిరి శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో భక్తులకు అందజేసే పులిహోర ప్రసాదంపై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు కేవలం అవాస్తవాలని మరియు దురుద్దేశపూర్వకమని దేవస్థాన అధికారులు స్పష్టం చేశారు. ఈ అంశంపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గోపాలపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పులిహోర తయారీలో వాడే ప్రతి వస్తువును (మిర్చి, ఆవాలు, శనగపప్పు మొదలైనవి) అత్యంత జాగ్రత్తగా శుభ్రపరిచిన తర్వాతే వినియోగిస్తారు. తయారీ సమయంలో మరియు ప్యాకింగ్ చేసేటప్పుడు ప్రసాదాన్ని నిరంతరం పర్యవేక్షిస్తారు. ప్రసాదం తయారీ విభాగంలో పనిచేసే సిబ్బంది గత 30 ఏళ్లుగా అనుభవం ఉన్నవారని, ఎన్నడూ ఇలాంటి పొరపాట్లు జరగలేదని దేవస్థానం వివరించింది. ప్రసాదంలో పురుగు ఉందని చూపిస్తున్న వీడియోను పరిశీలిస్తే, పులిహోరను బాగా వేడి చేసిన తర్వాతే పంపిణీ చేయడం జరుగుతుందని, అంతటి వేడిలో పురుగు సజీవంగా ఉండే అవకాశం లేదని నిపుణులు మరియు సిబ్బంది పేర్కొంటున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోను లోతుగా పరిశీలించగా, సదరు వ్యక్తులు ప్రసాదం ప్యాకెట్ కొనుగోలు చేసిన తర్వాత బయటకు వెళ్లి, కొంత సమయం తర్వాత తిరిగి వచ్చి పురుగు ఉందని చూపించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దేవస్థానం ప్రతిష్టను దెబ్బతీసేందుకు, భక్తుల మనోభావాలను గాయపరిచేందుకు ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నట్లు భావిస్తున్నాము. వేలాది మంది భక్తులకు అందించే ప్రసాదం విషయంలో దేవస్థానం ఎంతో భక్తిశ్రద్ధలతో, శుచితో వ్యవహరిస్తుందని, ఇలాంటి నిరాధారమైన వార్తలను నమ్మవద్దని అధికారులు కోరారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నగరాభివృద్ధికి మరింత ఊపు

- రూ.4.12 కోట్లతో 20 పనులకు శ్రీకారం
- రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులతో మౌలిక వసతుల మెరుగుదల



శ్రీకాకుళం, డిసెంబరు 31: నగరాభివృద్ధి పనులు ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యతతో చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.4.12 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 20 అభివృద్ధి పనులకు బుధవారం మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలిసి అధికారికంగా ప్రారంభించగా మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. నగరంలోని వివిధ వార్డుల్లో రహదారుల నిర్మాణం, సీసీ డ్రెయిన్లు, కల్వర్టులు, ట్యాంక్బండ్ అభివృద్ధి వంటి పనులను ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నగరాభివృద్ధి అనేది ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి వార్డులో సమతుల్య అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణంతో ప్రజలకు రోజువారీ ఇబ్బందులు తగ్గుతాయని అన్నారు. పనులన్నీ గడువు లోపే పూర్తిచేసి, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ నగర ప్రజల నుంచి వస్తున్న అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుని అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇచ్చామని చెప్పారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా డ్రెయిన్ల నిర్మాణం కీలకమని పేర్కొన్నారు. ఈ పనులు పూర్తయితే నగర రూపురేఖలు మరింత మారతాయని అభిప్రాయపడ్డారు. బలగ, బావాజీ తోట చిట్టివారితోట, ఫజుల్బేగ్పేట, గుజరాతీపేట, పీఎన్ కాలనీ, సత్యనగర్, సోడా లేఅవుట్, వరం కాలనీ తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు, ట్యాంక్బండ్ అభివృద్ధి పనులు ఈ సందర్భంగా చేపట్టారు. కార్పొరేషన్ ప్రత్యేక అధికారి స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద రావు, ఇంజనీరింగ్ అధికారులు, పెద్ద ఎత్తున కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పంట నష్టం వాటిల్లకుండా నియంత్రించిన కమిషనర్‌కు సన్మానం



**బేతంచేర్ల డిసెంబర్ 31 మనం న్యూస్:** పట్టణ నగర కమిషనర్ హరిప్రసాద్ పట్టణంలో రైతులు సాగుచేసిన పంట ఆవుల నుండి పంట నష్టం కాకుండా నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ మనకు ఆవులను నియంత్రించడంలో సహకరించినందుకు బేతంచేర్ల రైతు సంఘం బుగ్గన రమణారెడ్డి బూసి రెడ్డి కే నాగభూషణం రెడ్డి బ్రహ్మం కృతజ్ఞతగా వారిని సన్మానించారు.

## నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన మండల కన్వీనర్



**నందవరం డిసెంబర్ 31 మనం న్యూస్ :** నందవరం మండల పరిధిలోని స్థానిక మాచపురం గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ ఖాసింవలి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల ప్రజలకు మరియు గ్రామీణ ప్రజలకు నాయకులకు అధికారులకు శ్రేయోభిలాషులకు పాత సంవత్సరం వీడి కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తూ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు


## పట్టణ అభివృద్ధికి కృషి చేయండి



- **కమిషనర్ కు ఎమ్మెల్యే నాయకర్ సూచన**

**నరసాపురం, డిసెంబర్ 31 (మనం న్యూస్) :** నరసాపురం మునిసిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటరామిరెడ్డి బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ను ఆయన నివాసంలో నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన వెంకటరామిరెడ్డికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ బాధ్యతాయుతంగా పనిచేసి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని సూచించారు.

## నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో జీవించండి



- **కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మణి గాంధీ**

**గూడూరు, డిసెంబర్ 31, ( మనం న్యూస్ ):** నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నామని కూడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మరియు కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మణి గాంధీ అన్నారు బుధవారం కర్నూల్ లోని కోట్ల హర్షవర్ధన్ రెడ్డి నివాసంలో ముందస్తు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ముందుగా భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు మౌలాలి ప్రసన్న చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు అధికార ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి పట్టణ కన్వీనర్ అబెల్ వైసిపి నాయకులు సురేష్, అలీ,నాగరాజు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ గ్రామాల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన తాసిల్దార్ శ్రీనివాసులు




- **రి సర్వేపై అవగాహన కల్పిస్తున్న అధికారులు**

**నందవరం డిసెంబర్ 31 మనం న్యూస్:** రైతులు రీసరుకి సహకరించాలి 4 వ ఫేజ్ లో కనకవీడు మరియు హాలహర్వి గ్రామము రీ సర్వే జరుగబోతున్నందున ఈ రోజు కనకవీడు గ్రామము నందు రీ సర్వే పైన ర్యాలీ మరియు అవగాహన సభ తహశీల్దార్ కె. శ్రీనివాసులు ఈరోజు కనకవీడు గ్రామం నందు గౌరవ ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు. రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్య ప్రసాద్ ఆదేశాలు మేరకు ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వరెడ్డి ఆచరణలో కనకవీడు టీడీపీ పార్టీ అధ్యక్షులు డబ్బా ఈరన్న సమక్షంలో కనకవీడు నందు భూమి రి సర్వేకి సంబంధించి గ్రామ సభ నిర్వహించారు అదే విదంగా ర్యాలీ నిర్వహించారు అధ్యక్షులు మాట్లాడతు గ్రామం లో వున్న ప్రతి రైతు కూడా రి సర్వే కి సకరించాలని ప్రతి పేద వాడు కూడా ఒక సెంట్ భూమి కూడా కోల్పోకూడదని ముఖ్య మంత్రి వర్యులు లక్ష్యమని దీని దృష్టిలో పెట్టుకొని పేదవాడు అన్ని విధాలుగా సులభంగా రెవిన్యూ ఫలాలు అందాలని గత ప్రభుత్వం లో జరిగిన పేద వాడికి అన్యాయని సరిచేసి వారి యొక్క భూమి వారికి చెదలని ప్రతి రైతు రిసర్వే చేసుకోవాలని అ ఏరియా పరిది లోని రైతులుకు వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి వారికీ రి సర్వే సంబదించి ఎప్పటికి అప్పుడు సమాచారం తెలియ జెస్తారని చెప్పడం జరిగింది. రి సర్వే అయిన వెంటనే డిజిటల్ సర్వే అందుబాటులో ఉన్నటుందని గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం లో కనకవీడు టీడీపీ కార్యకర్తలు రీ సర్వే ఉప తహశీల్దార్ మహేష్, మండల సర్వేయరు అక్బర్ బాషా, గ్రామ పెద్దల్లు, పేట సర్పంచ్ ఉదయ్ గౌడ్ కనకవీడు టీడీపీ కార్యకర్తలు రిటౌ పాలుగొనడం జరిగింది.

# మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం




- **రోడ్డు ప్రమాదాల నివారణకై విద్యార్థులతో ర్యాలీ**
- **సీఐ రామానుజులు**

**మంత్రాలయం, డిసెంబర్ 31 :** మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రాలయం సిఐ రామాంజులు అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు మేరకు మండల కేంద్రమైన మంత్రాలయం లో రోడ్డు ప్రమాదాలు నివారణకై పాఠశాల , జూనియర్ కళాశాల విద్యార్థుల తో కలిసి స్థానిక పోలీసు స్టేషన్ నుంచి రాఘవేంద్ర కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరగడం తో వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. డిసెంబర్ 31వ అర్ధరాత్రి నుంచి ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా డీజేలు టపాసులు, నిషేధించబడినవని తెలిపారు. యువత మద్యం మత్తులో వాహనాలు నడపడం రహదారులను బ్లాక్ చేసి వేడుకలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సైలెన్సర్లను తీసి వాహనాలను నడిపితే వాహనాలు సీజ్ అయ్యేవిధంగా కఠిన చర్యల తప్పవన్నారు. ముఖ్యంగా యువత యొక్క తల్లిదండ్రులు రాత్రి వేళల్లో వారి యొక్క పిల్లలు ఎక్కడున్నారనే విషయాన్ని గ్రహించి వారిని బయట తిరగకుండా చూసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ మల్లికార్జున , పాఠశాల పీడీ రవీంద్ర , కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బరాయుడు , హెడ్ కానిస్టేబుల్ , కానిస్టేబుల్ , పాల్గొన్నారు.

# దేవనకొండ సహకార సొసైటీ చైర్మెన్‌గా ఈడిగ రాజశేఖర్


- **నాయకుల ఘన సన్మానం**
- **నియోజకవర్గ అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం:**
- **వైకుంఠం జ్యోతి, శివప్రసాద్**



**దేవనకొండ, డిసెంబర్ 31 (మనం న్యూస్):** దేవనకొండ సహకార సొసైటీ చైర్మన్గా ఈడిగ రాజశేఖర్ గౌడ్ ప్రకటించబడిన సందర్భంగా దేవనకొండ మండలానికి చెందిన నాయకులు ఆలూరు నియోజకవర్గం ఇంచార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి గారిని, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన చైర్మెన్ రాజశేఖర్ గౌడ్కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సహకార రంగం ద్వారా రైతులు, సభ్యులకు మరింత మేలు చేకూర్చేలా పనిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్, సొసైటీ చైర్మెన్ ఈడిగ రాజశేఖర్ గౌడ్, రామారావు నాయుడు, మల్లికార్జున గౌడ్, గిడ్డయ్య గౌడ్, నాగరాజు గౌడ్, రాజు గోపాల్ గౌడ్, ఎంపీటీసీ తిమ్మప్ప, పొట్లపాడు వెంకటేష్, వీరాంజినేయులు, బంటుపల్లి ఉమేష్ గౌడ్, బండపల్లి శ్రీనివాసులు, గోవింద్ గౌడ్, ఈ వెంకటరాముడు, నక్క బాలకృష్ణ, కుమార్ గౌడ్, బుసల లక్ష్మన్న, రమేష్ నాయుడు, దస్తగిరి నాయుడు, యండ తిమ్మయ్య, విజయ్ కుమార్ గౌడ్, మాదన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నేతలు దేవనకొండ మండల అభివృద్ధికి సహకార సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొంటూ, నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తే రైతులకు మరింత బలమైన మద్దతు అందుతుందని తెలిపారు.

# అత్యంత ప్రజారంజకంగా ఫ్లెమింగోఫెస్టివల్ 2026

- **జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**



**సూళ్లూరుపేట, డిసెంబర్ 31 మనం న్యూస్ :** జనవరి 10, 11 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ - 2026 ను అత్యంత ప్రజారంజకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు.బుధవారం సూళ్లూరుపేట లోని స్థానిక టీవీ ఆర్ఆర్ కళ్యాణ మండపం లో ఏర్పాటుచేసిన ఫ్లెమింగో ఫెస్టివల్-2026 నిర్వహణపై కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మరియు జూ క్యూరేటర్ సెల్వం, సూళ్లూరుపేట శ్రీకాళహస్తి ఆర్ డి ఓ లు కిరణ్మయి, భాను ప్రకాష్ రెడ్డి,పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ డా.రమణ ప్రసాద్, డి ఎస్పీ లతో కలిసి కోఆర్డినేషన్ మీటింగు ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ...జనవరి 10, 11 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ - 2026 ను విస్తృతంగా అందరిని ఆకర్షించేలా, ప్రజారంజకంగా నిర్వహించాలన్నారు. ఈ ఫెస్టివల్ నిర్వహణపై ప్రత్యేక ఫ్లెమింగ్ ఫెస్టివల్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత సంవత్సరం మూడు రోజులపాటు ఫ్లెమింగ్ ఫెస్టివల్ ని జరుపుకోవడం జరిగిందని ఈ సంవత్సరం రెండు రోజులు పాటు ఏడు ప్రాంతాలలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.సూళ్లూరుపేట,నేలపట్టు, బి వి పాల్యం, అటకానితిప్ప, ఇరుకుం ఐలాండ్ ,శ్రీ సిటీ, ఉబ్బలమడుగు జలపాతం తదితర ప్రాంతాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ముఖ్య వేదిక ఉంటుందని, వివిధ స్టాల్స్ , సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫ్లెమింగో ఫెస్టివల్ చాలా పెద్ద కార్యక్రమని, అందుకు తగ్గ అన్ని ఏర్పాట్లు ఎలాంటి లోటు పాట్లు లేకుండా చేపట్టాలన్నారు. అందుకు తగిన విధంగా అన్ని శాఖలు తమ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో పర్యాటకులను ఆకర్షించేలా సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు..బీవి పాలెంలో అడ్వెంచర్ ఈవెంట్స్, ఏరో స్పోర్ట్స్, హార్ట్ ఎయిర్ బెలూన్స్ ప్లాన్ చేస్తున్నామన్నారు.ఇరుకం నందు బోటింగ్ ఏర్పాటుతో పాటు లైఫ్ జాకెట్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ పర్యాటక ప్రాంతాలలో అవసరమైనరోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని అటకాని తిప్ప పర్యాటక ప్రాంతం వద్ద వ్యూ పాయింట్స్ ఉండేలా చూసుకోవాలని తెలిపారు. జనవరి,2026 10, 11 వ తేదీలో జరిగే ఫ్లెమింగో ఫెస్టివల్ ను పండుగ వాతావరణంలో చేపడుతామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. గతంలో నిర్వహించిన ఉత్సవాన్ని అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించామని అదే రీతిలో ప్రస్తుతం నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ను అధికారులందరూ అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విజయవంతం చేయాలన్నారు. నేలపట్టు,బీవీ పాలెం వద్ద మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఇస్సాకు మృతి



- **నివాళులర్పించిన టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి**

**నందవరం డిసెంబర్ 31 మనం న్యూస్:** నందవరం మండలం హాలహర్వి గ్రామంలో టిడిపి నాయకులు జి దుబ్బన్న మామ ఇస్సాకు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి మృతి చెందిన ఇస్సాకు భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మృతి చెందిన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.అనంతరం మృతి చెందిన కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు ఎర్రన్న,టిడిపి మండల కార్యదర్శి యం ప్రభుదాసు,నాయకులు చిన్న దావీదు,సురేష్,ఆటో ఆనంద్, ప్రతాప్, జాన్, జాకోబ్, కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

# చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ గా వై. మాదన్



**తుగ్గలి డిసెంబర్ 31 (మనం న్యూస్):** మండల కేంద్రమైన తుగ్గల కి చెందిన వై. తిమ్మన్న, వై. నాగమ్మ దంపతుల కుమారుడు వై. మాదన్న కు చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ గా ప్రమోషన్ (గజిటెడ్ హోదా) కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.తుగ్గలికి చెందిన వై. మాదన్ మొదట ఉపాధ్యాయుని గా తుగ్గలి,జొన్నగిరి ల లో ని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేశారు. అటు తరువాత అనంతపురం జిల్లా నాగసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మాసిస్టుగా ఉద్యోగంలో చేరడం జరిగింది. తర్వాత కొనకొండ్ల, అటు తర్వాత అలాగే కర్నూలు జిల్లా మిడుతూరు సి హెచ్ సి లో సీనియర్ ఫార్మాసిస్టుగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం కడప జిల్లా జమ్మలమడుగు ఏరియా హాస్పిటల్ కు చీఫ్ ఫార్మసి ఆఫీసర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వై మాదన్న చిన్న తనము నుండి తన విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ పాఠశాలలో చదివారు. ప్రస్తుతం చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ గా ప్రభుత్వం నియమించడంతో తుగ్గలి చెందిన ఆయన మిత్రులు మాదన్నను అభినందించారు.

## నూతన సంవత్సరానికి ముందస్తు పెన్షన్ కానుక



- **గుండ్రెడ్డి మోహన్ రెడ్డి**

**జూపాడుబంగ్లా డిసెంబర్ 31 (మనం న్యూస్):** జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని మండ్లెం గ్రామంలో మండల కన్వీనర్ గుండేడి మోహన్ రెడ్డి, ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పెన్షన్ల కార్యక్రమాన్ని ఉదయం 6 గంటలకు ఇంటింటికి తిరిగి వికలాంగులకు, వితంతువులకు, వృద్ధాప్యంలో ఉన్నవారికి పెన్షన్ అందజేయడం జరిగినది, ఈ సందర్భంగా మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇప్పటివరకు 50 వేల కోట్లకు పైగా పెన్షన్ల కోసం ఏడాదిలో 33 వేల కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని నెలకు 200750 కోట్లు లబ్ధిదారులకు చేకూరుస్తున్నారని. మునుపన్నడు లేని విధంగా పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని. ప్రతి ఒక్క అవ్వ తాత ప్రతి ఒక్క వికలాంగులు నూతన సంవత్సర దినమును సంతోషకరంగా ఆనందకరంగా జరుపుకొనుటకు ఒక్కరోజు ముందుగానే డిసెంబర్ 31 వ తారీఖున ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని. ఈ గొప్ప ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కే దక్కిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, సచివాలయ సిబ్బంది.

# ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకువెళ్తుంది

**టీడీపీ ఇన్చార్జ్ ,ఎన్. రాఘవేంద్ర రెడ్డి , జనసేన పార్టీ ఇన్చార్జ్ బి. లక్ష్మన్న , బీజేపీ ఇన్చార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి**



**మంత్రాలయం , డిసెంబర్ 31,మనం న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళ్తుందని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి , జనసేన పార్టీ ఇన్చార్జ్ బి. లక్ష్మన్న , బీజేపీ ఇన్చార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో కూటమి నేతలు ఇంటింటికి తిరిగి ఎన్టీఆర్ భరోసా సామాజిక ఫించన్లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ గా అమలు చేస్తున్నామని వాటితో పాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు కూడా చేస్తున్నామన్నారు. మంత్రాలయం నియోజకవర్గం లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి దశలో నడిపిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్ , టిడిపి అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, కల్లుదేవకుంట సహకార సంఘం డైరెక్టర్ లక్ష్మన్న , మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, వీరేష్ ఎల్లెల్సీ వైస్ చైర్మన్ ,చంద్ర, టిడిపి మహిళా నాయకురాలు లక్ష్మి, సచివాలయం సిబ్బంది మరియు టిడిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరానగర్లో కూటమి ప్రభుత్వం చెక్కుల పంపిణీ

- **పేదల భరోసాగా టీడీపీ - బాధితులకు అండగా నిలిచిన నాయకులు**



**ఆదోని, డిసెంబర్ 31 (మనం న్యూస్):** టీడీపీ ఇంచార్జి మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు ఆదోని పట్టణంలోని ఇందిరానగర్లో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇందిరానగర్ టీడీపీ వార్డు ఇంచార్జి ఐ.సి. రామకృష్ణ ( అడ్వకేట్) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు శ్రీ ఉమాపతి నాయుడు గారు లబ్ధిదారులకు చెక్కులను చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు. టీడీపీ ఎల్లప్పుడూ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటుందని, అవసరమైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరఫున సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వలి, కృష్ణ మేస్త్రి, నాగరాజు, గౌస్, బాలరాజు, సోమప్ప, శివ, బద్రి, ఉసేని, నరసప్ప, శరభ, సమీర్, రాజేష్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే లబ్ధిదారులు టైలర్ నరసింహులు హాజరై ప్రభుత్వ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం సజావుగా సాగి, ప్రజల్లో ప్రభుత్వంపై మరింత నమ్మకం పెరిగేలా నిర్వహించారు.



# శుభ్మన్ గిల్.. విజయ్ హజారేలో ఆడేది అప్పుడే!

టీమ్ఇండియా టెస్ట్, వన్డే జట్టు కెప్టెన్ శుభ్మన్ గిల్ , ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా , స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ జనవరిలో విజయ్ హజారే ట్రోఫీలో పాల్గొనే అవకాశముందని సమాచారం. జనవరి 11 నుంచి న్యూజిలాండ్తో టీమ్ఇండియా మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. అంతకంటే ముందే వీరు విజయ్ హజారేలో ఆడనున్నారని తెలుస్తోంది. 'క్రిక్బజ్' సమాచారం మేరకు శుభ్మన్ గిల్ పంజాబ్ తరఫున జైపుర్ వేదికగా జనవరి 3న సిక్కింతో, 6న గోవాతో జరగనున్న మ్యాచుల్లో పాల్గొనే అవకాశముంది. ప్రస్తుతం పంజాబ్ జట్టు మూడు మ్యాచుల్లో రెండింట విజయం సాధించింది. ఈ రెండు మ్యాచ్ల అనంతరం శుభ్మన్ టీమ్ఇండియా జట్టుతో కలవనున్నాడు. రవీంద్ర జడేజా సైతం విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా.. జనవరి 6న సర్వీసెస్, 8న గుజరాత్తో జరగనున్న మ్యాచుల్లో పాల్గొంటున్నట్లు సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్కు తెలిపాడు. సౌరాష్ట్ర జట్టు ఇప్పటివరకు మూడు మ్యాచుల్లో కేవలం ఒక మ్యాచులోనే విజయం సాధించింది. కర్ణాటక తరఫున కేఎల్ రాహుల్ జనవరి 3న త్రిపురతో, 6న రాజస్థాన్ జరగనున్న మ్యాచుల్లో పాల్గొనే అవకాశముంది. అయితే ఈ విషయాన్ని కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ ధ్రువీకరించలేదు. కర్ణాటక జట్టు మూడుకు మూడు మ్యాచుల్లో విజయం సాధించింది. ఈ సీజన్లో దేశవాళీల్లో స్టార్ క్రికెటర్ల రాకతో సందడి నెలకొంది. టీమ్ఇండియా ఆటగాళ్లంతా కచ్చితంగా దేశవాళీల్లోనూ ఆడాలని బీసీసీఐ ఇటీవల నిబంధన విధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ముంబయి తరఫున రోహిత్ శర్మ , దిల్లీ తరఫున విరాట్ కోహ్లీ రెండేసి చొప్పున మ్యాచ్లు ఆడారు. విరాట్ కోహ్లీ జనవరి 6న మరో మ్యాచ్ సైతం ఆడే అవకాశముంది. రిషభ్ పంత్ దిల్లీకి కెప్టెన్గా వ్యవహరిస్తూ.. వరుసగా మ్యాచ్లు ఆడుతున్నాడు.

# విజయ్ హజారే ట్రోఫీ.. మళ్లీ ఓడిన ఆంధ్ర, హైదరాబాద్

విజయ్ హజారే ట్రోఫీ లో భాగంగా సౌరాష్ట్రతో జరిగిన మ్యాచ్లో ఆంధ్ర 74 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. ఆంధ్రకు నాలుగు మ్యాచ్లో ఇది మూడో ఓటమి. తొలుత బ్యాటింగ్ చేసిన సౌరాష్ట్ర 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 254 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో ఆంధ్ర 47.2 ఓవర్లలో 180 పరుగులకే ఆలౌటైంది. ఒక్క బ్యాటర్ కూడా కనీసం అర్ధ శతకం చేయలేదు. ఓపెనర్ సిఆర్ జ్ఞానేశ్వర్ (33) టాప్ స్కోరర్. కేఎస్ నరసింహ రాజు (30), నితీశ్ కుమార్ రెడ్డి (30), హేమంత్ రెడ్డి (29), జాగర్లపూడి రామ్ (20₹) పరుగులు చేశారు. శ్రీకర్ భరత్ (4), రికీ భుయ్ (4) సింగిల్ డిజిట్కే పరిమితమయ్యారు. సౌరాష్ట్ర బౌలర్లలో అంకుర్ పన్వార్ (5/27) సత్తాచాటాడు. చిరాగ్ జైన్, హితేన్ కాన్బి, పార్థ్ భుట్, సమర్ గజ్జర్ ఒక్కో వికెట్ తీశారు. విశ్వరాజ్ జడేజా (3), హెత్విక్ కోటక్ (7), ప్రేరక్ మన్కడ్ (13), సమర్ గజ్జర్ (0) వరుసగా పెవిలియన్కు చేరడంతో సౌరాష్ట్ర తొలుత తక్కువ స్కోరుకే ఆలౌటయ్యేలా కనిపించింది. 62 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన ఆ జట్టును ఓపెనర్ హార్విక్ దేశాయ్ (61).. ఆరు, ఏడు స్థానాల్లో వచ్చిన చిరాగ్ జైన్ (69), రుచిత్ అహిర్ (76; 54 బంతుల్లో) ఆదుకున్నారు.ఆంధ్ర బౌలర్లలో సత్యనారాయణ రాజు 3, కేఎస్ నరసింహ రాజు 2, నితీశ్ రెడ్డి, జాగర్లపూడి రామ్ చెరో వికెట్ పడగొట్టారు.



# కోమాలో ఆస్ట్రేలియా మాజీ స్టార్ క్రికెటర్



ఆస్ట్రేలియా మాజీ స్టార్ క్రికెటర్ డామియన్ మార్టిన్ (ౖరుఝుజ్బీు ఙుట్టఴ) ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. 54 ఏళ్ల మార్టిన్ మెనింజైటిస్ అనే వ్యాధితో బాధపడుతున్నాడు. అతడు ప్రస్తుతం బ్రిస్బేన్లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్న వైద్యులు.. మార్టిన్కు మత్తు మందు ఇచ్చి తాత్కాలికంగా కోమాలోకి వెళ్లేలా చేశారు. మెనింజైటిస్ వల్ల మెదడు, ఇతర అవయవాలు పూర్తిగా చెడిపోకుండా ఉండేందుకు తాత్కాలికంగా కోమాలోకి పంపి చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్య పరిస్థితి మెరుగుపడితే మరికొన్ని రోజుల్లో డామియన్ మార్టిన్ను కోమా నుంచి బయటకు తీసుకువస్తారని ఆస్ట్రేలియా మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. మార్టిన్ తొందరగా కోలుకోవాలని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్లు డారెన్ లెహమన్, ఆడమ్ గిల్క్రిస్ట్ ఆకాంక్షించారు. డామియన్ మార్టిన్ ఆసీస్ తరఫున 67 టెస్టులు, 208 వన్డేలు, 4 టీ20లు ఆడాడు. ఆస్ట్రేలియా 1999, 2003 ప్రపంచ కప్ సాధించిన జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. భారత్తో జరిగిన 2003 వరల్ కప్ ఫైనల్లో 88 పరుగులు చేశాడు. 2006 ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన జట్టులోనూ భాగంగా ఉన్నాడు. భారత్పై ఛాంపియన్స్ ట్రోఫీని గెలిచిన అత్యుత్సాహంలో మార్టిన్ పాల్పడిన ఓ దుందుడుకు చర్య.. అతడికి జీవితకాలం మర్చిపోని చేదు అనుభవాన్ని మిగిల్చింది.

# 'స్పిరిట్' ఫస్ట్ లుక్ పోస్టర్ వచ్చేస్తోంది.. హైప్ పెంచేసిన సందీప్ రెడ్డి వంగా


పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'స్పిరిట్' కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా క్రియేట్ అయ్యాయి. 'స్పిరిట్' (ఖిఇజీటఙ్జీ) చిత్రంతో ఈ కాంబో బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి విధ్వంసాన్ని సృష్టిస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఇక న్యూ ఇయర్ కానుకగా ఈ సినిమా నుంచి ఓ సాలిడ్ అప్డేట్ ఇవ్వబోతున్నట్లు చిత్ర యూనిట్ ఇప్పటికే తెలిపింది. అయితే, ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్ మరికొద్ది గంటల్లో వస్తుందని దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తాజాగా ట్వీట్ చేశారు. దీంతో కేవలం ఫస్ట్ లుక్ పోస్టర్తోనే సినిమాపై మరింత హైప్ పెంచేస్తున్నారు మేకర్స్. ఈ పోస్టర్ ఎలా ఉండబోతుందా.. ఇందులో ప్రభాస్ని సందీప్ రెడ్డి ఎలా చూపిస్తాడా..? అని అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కాగా, ఈ సినిమాలో ప్రభాస్ రూత్లెస్ కాప్ పాత్రలో నటిస్తున్నట్లు ఇప్పటికే చిత్ర యూనిట్ ప్రకటించింది. అయితే, ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ను డిసెంబర్ 31న అర్ధరాత్రి సమయంలో రిలీజ్ చేసి ప్రేక్షకులకు, అభిమానులకు సాలిడ్ న్యూ ఇయర్ ట్రీట్ ఇచ్చేందుకు స్పిరిట్ టీమ్ రెడీ అవుతుంది.

# డెబ్యూ ప్రాజెక్టుతో రిస్క్ చేస్తున్న హీరోయిన్


బాలీవుడ్ హీరో టైగర్ ష్రాఫ్, మిలాప్ జవేరి కలయికలో ఓ యాక్షన్ పాక్డ్ మూవీ రాబోతున్న సంగతి తెలిసిందే. అయితే వీరిద్దరి ట్రాక్ రికార్డు గత కొన్ని సినిమాలుగా ఏమంత బాలేదు. బాఘీ4, బడే మియా చోటే మియా, గణపత్ లాంటి సినిమాలు ఫ్లాపైన తర్వాత టైగర్ ష్రాఫ్ మార్కెట్ బాగా డల్ అయింది. అందుకే ఈ సినిమాతో అయినా టైగర్ ష్రాఫ్ కెరీర్ లో కంబ్యాక్ ఇస్తారా లేదా అని అందరూ అనుమానపడుతున్నారు. ఇక మిలాప్ జవేరి కూడా ఈ మధ్య ఫ్లాపుల్లోనే ఉన్నారు. మస్తీ4 సినిమా ఫ్లాప్ గా నిలవగా, ఏక్ దీవానే కీ దీవానియత్ సినిమాతో ఓ మోస్తరు సక్సెస్ దక్కినప్పటికీ, సినిమాను చూసిన చాలా మంది ఆడియన్స్ దాన్ని క్రింజ్ అంటూ ట్రోల్ చేశారు. అలాంటి వారిద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టు ఇప్పుడు బాలీవుడ్ లో చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే ఇలాంటి సినిమాతో ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి బాలీవుడ్ లోకి హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వనున్నారు. కృతి ఇప్పటికే తెలుగు, తమిళ భాషల్లో పలు సినిమాలు చేయగా, ఇప్పుడు బాలీవుడ్ లోకి వెళ్తున్నారు. గతంలో కృతి హృతిక్ రోషన్ సూపర్30 లో నటించినప్పటికీ అందులో కృతి లీడ్ రోల్ చేయలేదు. అందుకే కృతి ఈ సినిమాతోనే బాలీవుడ్ డెబ్యూ చేయనుందని అందరూ భావిస్తున్నారు.అయితే ఈ విషయంలో కృతి డెసిషన్ కరెక్ట్ కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. టైగర్ ష్రాఫ్, మిలాప్ జవేరి కలిసి తీస్తున్న సినిమా ద్వారా కృతి డెబ్యూ జరిగితే అది తన ఫ్యూచర్ ఛాన్సులకు హాని కలిగిస్తుందని అనుకుంటున్నారు. పైగా ఇప్పటివరకు టైగర్ ష్రాఫ్ తో కలిసి డెబ్యూ చేసిన హీరోయిన్ల ట్రాక్ రికార్డు చూసుకుంటే, కృతి రిస్క్ తీసుకుంటున్నట్టే అనిపిస్తోంది. ఓ వైపు టైగర్ ష్రాఫ్, మరోవైపు మిలాప్ జవేరి ఇద్దరూ గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్న టైమ్ లో, కృతి ఈ మూవీతో కాకుండా కాస్త వెయిట్ చేసి ఏదైనా మంచి సినిమాతో డెబ్యూ జరిగితే బావుండేదని అందరూ అభిప్రాయపడుతున్నారు. కానీ కొందరు మాత్రం కృతినే టైగర్ ష్రాఫ్ యొక్క ఫ్లాప్స్ స్ట్రీక్ కు ఫుల్ స్టాప్ పెట్టి, అతనికి లక్కీ హీరోయిన్ గా మారుతుందేమో అని ఆశ పడుతున్నారు.



# ప్రభాస్ పెళ్లి మారునాడే నా పెళ్లి : నవీన్ పోలిశెట్టి



టాలీవుడ్ యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి మరోసారి తన హ్యూమర్తో ప్రేక్షకులను నవ్వించారు. సంక్రాంతికి విడుదల కానున్న తన తాజా చిత్రం 'అనగనగా ఒక రాజు' ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన 'పెళ్లి రిసెప్షన్' ఈవెంట్లో మీడియా ప్రశ్నలకు చమత్కారంగా సమాధానాలు ఇచ్చారు. పెళ్లి గురించి ఎప్పటి నుంచో వస్తున్న వార్తలను ఎప్పుడు నిజం చేస్తారు? అని అడగగా.. ప్రభాస్ ఏ రోజైతే పెళ్లి చేసుకుంటారో, ఆ మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటలకు నేను పెళ్లి చేసుకుంటా అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. ఈ కామెంట్స్ అక్కడున్న వారిని నవ్వుల్లో ముంచెత్తడమే కాకుండా సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇప్పటివరకు వివాహం చేసుకోలేదు. ఎప్పటికప్పుడు తన పెళ్లి ప్రస్తావన వాయిదా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభాస్ పెళ్లి ఇప్పట్లో జరిగే అవకాశాలు లేవని ఇన్డైరెక్ట్గా చెప్పిన నవీన్, ఇకపై తనను కూడా పెళ్లి ప్రశ్నలతో ఇబ్బంది పెట్టొద్దన్న సందేశం ఇచ్చినట్టయ్యింది. అంతేకాదు ప్రభాస్తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని చెప్పిన నవీన్.. ప్రభాస్ అన్న స్విగ్గీలో ఆర్డర్ పెడితే ఓటీపీ నాకు వస్తుంది అంటూ మరో సరదా వ్యాఖ్య చేసి అభిమానులను ఆశ్చర్యపరిచారు. తనకు కాబోయే జీవిత భాగస్వామి గురించి మాట్లాడుతూ.. తనను ఎక్కువ ప్రశ్నలు అడగకూడదని, ఆమె కోసం తానే మారిపోతానని తెలిపారు.ఇక సంక్రాంతి బాక్సాఫీస్ పోటీపై స్పందించిన నవీన్ పోలిశెట్టి, మెగాస్టార్ చిరంజీవి చిత్రంతో పాటు తన సినిమా విడుదలవుతున్నా ఎలాంటి భయం లేదన్నారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చి స్టార్గా ఎదగడానికి చిరంజీవి ఎంతోమందికి స్ఫూర్తి అని ప్రశంసించారు. చిరంజీవి నటించిన 'మన శంకర్ వరప్రసాద్ గారు' సినిమాను చూసేందుకు వచ్చే ప్రేక్షకులు తమ సినిమా 'అనగనగా ఒక రాజు' కూ వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మీనాక్షి చౌదరి హీరోయిన్గా నటిస్తున్న ఈ చిత్రం జనవరి 14న విడుదలకు సిద్ధంగా ఉండగా, నవీన్ కామెంట్స్తో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. ప్రచారంలో భాగంగా 'అనగనగా ఒక రాజు పెళ్లి రిసెప్షన్' పేరుతో ఈవెంట్ నిర్వహించారు. అందులో నవీన్ పోలిశెట్టి సందడి చేశారు. మీడియా అడిగిన ప్రశ్నలకు సరదాగా సమాధానమిచ్చారు.



# గంగగా నయనతార

యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది ట్యాగ్ లైన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో నయనతార లుక్ను టీమ్ రిలీజ్ చేసింది. ఇందులో ఆమె గంగ అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఫస్ట్లుక్ పోస్టర్ను పంచుకున్నారు. మోడ్రన్ డ్రెస్లో గన్ పట్టుకొని పవర్ఫుల్ లుక్స్తో నయన్ కనిపించారు. ఈ చిత్రంలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నట్లు మొదటినుంచి వార్తలు వస్తున్నాయి. వాటిని నిజం చేస్తూ చిత్రబృందం ముగ్గురు హీరోయిన్ల లుక్లను వరుసగా విడుదల చేసింది. కియారా అడ్వాణీ నదియా పాత్రలో కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజబెత్ పాత్రలో అలరించనున్నారు. చిన్నారుల కోసం ఎన్నో కథలు తెరకెక్కాయని, ఇది పెద్దలకు సందేశమిచ్చే చిత్రమని యశ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆయన 19వ చిత్రంగా 'టాక్సిక్' తెరకెక్కుతోంది. వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీయఫ్' తర్వాత యశ్ నటిస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No:3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.